

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


ఐదేళ్లు గుర్తుకురాని బీసీలు జోగికి ఇప్పుడు గుర్తొచ్చారా - మంత్రి వాసంశెట్టి 10

జోగి తనయుడి అరెస్ట్ - అగ్రిగోల్డ్ భూముల వ్యవహారంలో ఏసీబీ చర్యలు 11

దళిత ద్రోహి జగన్‌రెడ్డి - పీతల సుజాత 12




## విలువలతో కూడిన..
# నాణ్యమైన విద్య

### ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం చంద్రబాబు

- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పాఠశాల విద్య సిలబస్‌లో మార్పులు
- ప్రైవేటు స్కూళ్లతో పోటీ పడేలా ప్రభుత్వ పాఠశాలలు
- విద్య ప్రతి ఒక్కరి హక్కు
- బడి ఈడు పిల్లలు బయట ఉండడానికి వీల్లేదు
- ప్రతిభా అవార్డులు, పేరెంట్ టీచర్ మీటింగ్‌లు మళ్లీ ప్రారంభించాలి
- జన్మభూమి కార్యక్రమం కింద స్కూళ్ల అభివృద్ధికి ముందుకు వచ్చేవారికి ప్రోత్సాహం
- విద్యాశాఖపై ముఖ్యమంత్రి సమీక్ష



2 లో

## పర్యాటకాభివృద్ధికి
# అవకాశాలు పుష్కలం

- రాష్ట్రంలో ఎకో, టెంపుల్, బీచ్ టూరిజం అభివృద్ధి చేయాలి
- తద్వారా ప్రజలకు ఉపాధి, ప్రభుత్వానికి ఆదాయం
- 2014-19 మధ్య తలపెట్టిన ప్రాజెక్టులన్నీ పూర్తి చెయ్యాలి
- నాడు టూరిజంలో సీఏజీఆర్ వృద్ధి 20.6 శాతం ఉంటే, 2019-24 మధ్య 3.3 శాతానికి పడిపోయింది
- వైసీపీ ఐదేళ్ల పాలనలో పడకేసిన పర్యాటకం
- రుషికొండ ప్యాలెస్‌కు పెట్టిన ఖర్చులో సగం కూడా పర్యాటక రంగంపై పెట్టలేదు
- టూరిజంపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



3

## ఉన్నత విద్యారంగంలో
# సంస్కరణలకు సహకరిస్తాం

- మంత్రి లోకేష్‌ను కలిసిన సింగపూర్ వర్సిటీ ప్రొఫెసర్ జీవీఆర్ చౌదరి

8 లో

## ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన
# సునీతా కృష్ణన్

- వివరాలు 3 లో..

## సెప్టెంబర్ మొదటి వారం నుండి రెవెన్యూ సదస్సులు

- మంత్రి అనగాని

- వివరాలు 7 లో..

## పొలిటికల్ పెన్‌కౌంటర్



'జగన్ ఉండుంటే..' అంటూ పదేపదే పదవి పాట పాడుతున్న జగన్.. పొలిటికల్ జోకర్‌ను తలపిస్తున్నాడు. అధికారంలో ఉన్నపుడు హామీలు ఎగ్గొట్టి.. పవర్ ఉండుంటే పథకాలు ఇచ్చి ఉండేవాడినంటూ జగన్ చేస్తోన్న పిచ్చి కామెంట్లకు జనం విరగబడి మరీ నవ్వుతున్నారు.

ఎవడిచ్చిన స్క్రిప్టయ్యా
బిర్యానీ పలావులు!
చెప్పిందే చెబుతావు
రోతపుట్టు డైలాగులు!?

పదవిలోన ఉన్నప్పుడు
ఎగ్గొట్టెను హామీలు!
గద్దెమీంచి దించగానె....
సుద్దపూస మాటలు!!

అధికారపు గద్దెపైన
ఇదే జగను ఉండుంటే!?
ఈ పాటికి రాష్ట్రమంత
తాకట్టుకు పోయుండె!!

కూటమిపై ప్రజాగ్రహం
చూడలేవు ఎప్పటికీ.!
అధికారపు గద్దెపైకి
రాలేవులె ఎన్నటికీ!!

-మహాదేవ

## వైకాపా నాయకులు
# భూములు కబ్జా చేశారు

- తగు న్యాయం చేయాలి
- సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ సదుపాయం కల్పించాలి
- అంబేద్కర్ విగ్రహావిష్కరణకు షామియానాల బిల్లు చెల్లించలేదు
- 25వ రోజు మంత్రి నారా లోకేష్ 'ప్రజాదర్బార్' కు విన్నపాల వెల్లువ
- ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని మంత్రి హామీ

4 లో



## పవిత్ర సంగమానికి
# పూర్వ వైభవం

- కృష్ణా, గోదావరి వద్ద నవహారతుల పునరుద్ధరణ
- మంత్రులు ఆనం, నారాయణ, కొలుసు పార్థసారథి

8

## రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట

- మంత్రి నాదెండ్ల

8

## ఇస్రో ప్రస్థానం స్ఫూర్తిదాయకం

### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రశంస

- అపూర్వ ప్రయాణం వెనుక ఎందరో శాస్త్రవేత్తల శ్రమ
- గ్లోబల్ స్పేస్ ఎకానమీలోనూ భారత ముద్ర
- ఎన్డీయే ప్రభుత్వంలో అంతరిక్ష పరిశోధనలకు ప్రాధాన్యం
- ఇస్రోకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగిన విధంగా సహకరిస్తుంది
- విద్యార్థులు, యువత కోసం ఇస్రోతో ఎంఓయూ చేసుకుంటాం

9



## పేదలకు
# కడుపునిండుగా..!

- రూ.5కే నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం
- అల్పాహారం.. మధ్యాహ్న, రాత్రి భోజనాలు
- ఆచరణలోకి అన్న క్యాంటీన్ల హామీ
- రేపు గుడివాడలో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అన్న క్యాంటీన్ ప్రారంభం
- క్యాంటీన్లకు ఆహారం సరఫరా చేసే భారీ కిచెన్‌ను పరిశీలించిన మంత్రి నారాయణ

- వివరాలు 7 లో..

# కబ్జాలు... అక్రమ కేసులు



- ప్రజావినతులకు రోజురోజుకు పెరుగుతున్న బాధితులు
- అర్జీలు స్వీకరించిన మంత్రి టి.జి.భరత్, ప్రభాకర్‌చౌదరి

- వివరాలు 5 లో..

## అవినీతిలో అడ్డగోలుగా దొరికి
# కులాల ప్రస్తావనా?

- జోగి రమేష్‌పై మంత్రి అనగాని ఫైర్

- వివరాలు 10 లో..

చైతన్యరథం



# విలువలతో కూడిన..
# నాణ్యమైన విద్య
## ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం చంద్రబాబు

అమరావతి(చైతన్యరథం): విద్యాశాఖలో సమూల మార్పులు జరగాలని, ఉత్తమ ఫలితాల సాధన లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పాఠశాల విద్యపై ప్రభుత్వం రూ.32 వేల కోట్లు ఖర్చుచేస్తోందని... క్షేత్రస్థాయిలో దీనికి తగ్గ ఫలితాలు కనిపించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యాశాఖపై మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా,భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని సిలబస్‌లో మార్పులు చేయాలని సూచించారు. ఇందు కోసం విద్యా రంగ నిపుణులు, మేధావులు, ఆయా రంగాల ప్రముఖులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు.వచ్చే 10-20 ఏళ్లకు ఏమి అవసరమో గుర్తించి అందుకనుగుణంగా బోధిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ప్రచార ఆర్భాటం కాకుండా ప్రభుత్వ స్కూళ్ల లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిపెట్టాలని సీఎం అన్నారు. విద్య ప్రతి ఒక్కరి హక్కు...బడి ఈడు పిల్లలు బయట ఉండడానికి వీల్లేదన్నారు. ఈ విషయంలో కఠినంగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రైవేటు విద్యా సంస్థలతో ప్రభుత్వ స్కూళ్లు పోటీ పడాలని... ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. విద్యార్థుల నమోదు 100శాతం జరగాలని, గ్రాడ్యుయేషన్ వరకు మానిటరింగ్ జరగాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఏపీఏఏఆర్ (APAAR `Automated permanent academic account registry) ద్వారా ప్రతి విద్యార్థికి ఒక ఐడీ ఇవ్వాలన్నారు. ప్రైవేటు స్కూళ్లలో మాదిరిగా ప్రభుత్వ పాఠశాల్లో కూడా పేరెంట్ టీచర్ మీటింగ్‌లు పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. కర్నూలు జిల్లాలో వలస కార్మికుల పిల్లలు స్కూళ్లకు దూరం అవుతున్నారని అధికారులు చెప్పగా...వారిని రెసిడెన్షియల్ స్కూళ్లలో చేర్పించి విద్యను అందించాలని సూచించారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద పెద్ద క్రీడా మైదానాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని పిల్లలను క్రీడలవైపు ప్రోత్సహించాలన్నారు.విద్యార్థులకు సంబంధించి ఎడ్యుకేషన్ రిపోర్ట్స్‌తో పాటు స్పోర్ట్స్ రిపోర్ట్స్ కార్డ్స్ కూడా ఇవ్వాలని అన్నారు. జీవో నెంబర్ 117పై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో విద్యా రంగ నిపుణులు, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.స్కూళ్లలో పని చేస్తున్న ఆయాలకు పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలని అధికారులను ఆదేశించారు. స్కూళ్లలో ఇంగ్లీష్‌తో పాటు మాతృభాష తెలుగుకు కూడా తగు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం తెచ్చి ప్రోత్సహించింది గత తెలుగుదేశం ప్రభుత్వమేనని గుర్తుచేశారు.గత ప్రభుత్వ విధానాలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పడిపోయాయని... పెద్ద సంఖ్యలో డ్రాపౌట్స్ పెరిగాయని ఆందోళన వ్యక్తం చేస్తూ... డ్రాపౌట్స్ అడ్డుకట్టపై దృష్టిపెట్టి సమస్యను పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు రేటింగ్ కూడా ఇవ్వాలని సీఎం అన్నారు. త్వరలో జన్మభూమి 2.0కార్యక్రమం ప్రారంభిస్తున్నామని... ఆయా గ్రామాల్లో ఎవరైనా పాఠశాలలను అభివృద్ధి చేయడానికి ముందుకు వస్తే వారిని ప్రోత్సహించాలన్నారు. గతంలో జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తుచేశారు. గ్రామాల్లోని ప్రభుత్వ స్కూళ్లలో చదువు కుని ఉన్నత స్థానాలకు వెళ్లిన వారు తమ పాఠశాల అభివృద్ధికి ఆసక్తి చూపుతారని... అలాంటి వారికి అవ కాశం ఇవ్వాలన్నారు. మధ్యాహ్న భోజనం అమలులో లోపాలకు తావులేదని...పిల్లలకు పెట్టే ఆహారంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, టీచర్ల నుంచి విడివిడిగా ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని అన్నారు.దీని కోసం ఐవీఆర్ఎస్ విధానాన్ని అవలంభించాలని అన్నారు. ఉపాధ్యాయులకు శిక్షణ అందించే డైట్ కాలేజీల్లో ఉన్న పెండింగ్ పోస్టులు భర్తీచెయ్యాలని సీఎం ఆదేశించారు. టీచర్స్‌కు కూడా నిరంతరం లీడర్ షిప్ ట్రైనింగ్ అందించాలని అన్నారు.పాఠశాలల్లో జరిగే అంతర్గత పరీక్షల నిర్వహణ నిర్దేశిత ప్రమాణాలతో ఉండేలా చర్యలు తీసుకోవాలని సిఎం అన్నారు.

- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పాఠశాల విద్య సిలబస్‌లో మార్పులు
- ప్రైవేటు స్కూళ్లతో పోటీ పడేలా ప్రభుత్వ పాఠశాలలు
- విద్య ప్రతి ఒక్కరి హక్కు
- బడి ఈడు పిల్లలు బయట ఉండడానికి వీల్లేదు
- ప్రతిభా అవార్డులు, పేరెంట్ టీచర్ మీటింగ్‌లు మళ్లీ ప్రారంభించాలి
- జన్మభూమి కార్యక్రమం కింద స్కూళ్ల అభివృద్ధికి ముందుకు వచ్చేవారికి ప్రోత్సాహం
- విద్యాశాఖపై ముఖ్యమంత్రి సమీక్ష



### నూతన విధానాలు, సంస్కరణలు వివరించిన మంత్రి లోకేష్

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ విద్యాశాఖలో తీసుకువచ్చిన నూతన విధానాలు, సంస్కరణల గురించి ముఖ్యమంత్రికి వివరించారు. ఒక క్లాసుకు ఒక టీచర్ అనే విధానం అమలుచేస్తున్నామని తెలిపారు. టీచర్లపై అనవసరపు ఒత్తిడి తేవడం వల్ల ఉపయోగం ఉండదని... అందుకే ఉపాధ్యాయులపై యాప్‌ల భారం తగ్గించామని వివరించారు. ఇదే సమయంలో విద్యార్థులకు బోధన,నాణ్యత, సేవల విషయంలో మాత్రం ఎక్కడా రాజీపడడం లేదని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాలు, విద్యా రంగ నిపుణులతో మాట్లాడి విద్యాశాఖలో నిర్ణయాలు అమలు చేస్తున్నామని చెప్పారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ పేరెంట్ మీటింగ్‌లు భారీస్థాయిలో నిర్వహించాలని సీఎం అన్నారు. ఆ మీటింగులకు తనతో పాటు ఎమ్మెల్యేలు, మంత్రులంతా హాజరవుతారని తెలిపారు. పాఠశాలల్లో జరిగే అంతర్గత పరీక్షలపై ఏడాది చివర్లో థర్డ్ పార్టీ ద్వారా ఆడిట్ చేయాలని సూచించారు. మొత్తం విద్యా వ్యవస్థను, రోజువారీ వ్యవహారాలను మోనిటర్ చేయడానికి కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య వివరాలను హెల్త్ ప్రోగ్రెస్ కార్డులో నమోదు చేయాలని సీఎం సూచించారు.

అంతకు ముందు అధికారులు రాష్ట్ర విద్యాశాఖలో ప్రస్తుత పరిస్థితిని ప్రజంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్రంలో 44,570 ప్రభుత్వ స్కూళ్లు, 813 ఎయిడెడ్ స్కూళ్లుఉన్నాయని తెలిపారు. పది మంది కంటే తక్కువ విద్యార్థులు ఉన్న స్కూళ్లు 5,520 ఉండగా, 20 మంది కంటే తక్కువ మంది ఉన్న స్కూళ్లు 8,072 ఉన్నాయని తెలిపారు. మొత్తం రాష్ట్రంలోని స్కూళ్లలో 70,22,060 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. అందులో ప్రభుత్వ స్కూళ్లలో 35,13,533 మంది ఉండగా, ఎయిడెడ్ లో 92,579మంది,ప్రైవేట్ స్కూళ్లలో 34,15,948 మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో 1,87,996 మంది టీచర్లు పని చేస్తుండగా, ఎయిడెడ్‌లో 3,396 మంది టీచర్లు ఉన్నారన్నారు. 2014-19 మధ్య విద్యావ్యవస్థలో ప్రధానమైన సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రతి ఏటా 4,026ప్రతిభా అవార్డులు అందించామని,ఇందులోభాగంగా రూ. 20వేలు నగదు, మెడల్, ట్యాబ్ ఇచ్చామని చెప్పారు. గత ప్రభుత్వం రద్దుచేసిన ఈ కార్యక్రమాన్ని మళ్లీ పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ఇదొక స్ఫూర్తిగా ఉంటుందని సీఎం చెప్పారు.డ్రాపౌట్స్‌కు కారణాలపై లోతైన విచారణ చేసి నివారణపై ఫోకస్ పెట్టి పనిచేయాలని సూచించారు.

### నైపుణ్య గణన కార్యక్రమంపై సమీక్ష

అనంతరం స్కిల్ డెవల్మెంట్‌పై సీఎం సమీక్షచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న నైపుణ్య గణనపై అధికారులు ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. వివిధ వర్గాల నైపుణ్యాలను లెక్కించి, అవసరమైన శిక్షణ ద్వారా వారికి మంచి ఉపాధి, ఉద్యోగావకాశాలు మెరుగుపర్చాలన్నది నైపుణ్య గణన లక్ష్యం. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నైపుణ్య గణన చేపట్టబోతోంది. ఇందుకు రూపొందించిన విధి విధానాలపై సీఎంకు అధికారులు వివరించారు. రాష్ట్రంలో 1.60లక్షల కుటుంబాల్లో 3.54కోట్ల మంది పనిచేసే వయసు ఉన్న ప్రజలు ఉన్నారు, వారి నైపుణ్యాన్ని గణన చేయాల్సి ఉందని తెలిపారు. దీని కోసం 40 వేల మంది ఎన్యుమరేటర్లు అవసరం ఉంటుందని అన్నారు. స్కిల్ గణన కోసం మొత్తం 8నెలల సమయం పడుతుందని... దీనిలో కేవలం సర్వేకి 55 నుంచి 70 రోజులు పడుతుందని అంచనా వేసినట్లు అధికారులు వివరించారు. బేసిక్ స్కిల్ ప్రొఫైల్, డొమైన్ స్కిల్స్, క్రాస్ ఫంక్షనల్ స్కిల్స్‌పై గణన చేయాలని అన్నారు. డోర్ టు డోర్, మీ సేవ కేంద్రాలు, విద్యా సంస్థలు, మొబైల్ యాప్ వంటి 4విధానాల ద్వారా స్కిల్ సెన్సస్ చేయవచ్చని ప్రతిపాదించారు.ఇప్పటికే ఉన్ననిపుణ అనే పోర్టల్ ద్వారా నైపుణ్యగణన కార్యక్రమాన్ని చేపట్ట వచ్చని అధికారులు వివరించారు. పారిశ్రామిక రంగ ప్రతినిధులతో కూడా సంప్రదించి నైపుణ్య గణన కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు. మరికొంత కసరత్తు తరువాత నైపుణ్య గణన కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం చేపట్టనుంది. ఈ రోజు సమావేశంలో ప్రాథమికంగా చర్చించారు.

# పర్యాటకాభివృద్ధికి అవకాశాలు పుష్కలం

- రాష్ట్రంలో ఎకో, టెంపుల్, బీచ్ టూరిజం అభివృద్ధి చేయాలి
- తద్వారా ప్రజలకు ఉపాధి, ప్రభుత్వానికి ఆదాయం
- 2014-19 మధ్య తలపెట్టిన ప్రాజెక్టులన్నీ పూర్తి చెయ్యాలి
- నాడు టూరిజంలో సీఏజీఆర్ వృద్ధి 20.6 శాతం ఉంటే, 2019-24 మధ్య 3.3 శాతానికి పడిపోయింది
- వైసీపీ ఐదేళ్ల పాలనలో పడకేసిన పర్యాటకం
- రుషికొండ ప్యాలెస్‌కు పెట్టిన ఖర్చులో సగం కూడా పర్యాటక రంగంపై పెట్టలేదు
- టూరిజంపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి(చైతన్యరథం): 2019-24 మధ్య నాటి పాలకులు అనుసరించిన ప్రభుత్వ టెర్రరిజం, నిర్లక్ష్య వైఖరి కారణంగా రాష్ట్రంలో పర్యాటక రంగం పూర్తిగా దెబ్బతిన్నదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కరోనా కంటే కూడా నాటి ప్రభుత్వ అసమర్థత వల్లనే టూరిజం రంగానికి ఎక్కువ నష్టం జరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. గత ప్రభుత్వ వైఖరి కారణంగా తెలుగుదేశం హయాంలో ఒప్పందం చేసుకున్న సంస్థలు గత 5 ఏళ్లలో వెనక్కి పోయాయన్నారు. టూరిజంలో ఆశించిన స్థాయిలో కొత్తగా పెట్టుబడులు రాలేదని సీఎం అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధిపై మంత్రి కందుల దుర్గేష్, అధికారులతో సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... నాడు సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు(సీఏజీఆర్ - కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్) 20.6శాతం వృద్ధి ఉంటే... 2019-24 మధ్య 3.3శాతానికి పడిపోయిందని అన్నారు. నాటి తెలుగు దేశం హయాంలో టూరిజం శాఖపై రూ.880కోట్లు ఖర్చు చేయగా... గత ప్రభుత్వం కేవలం రూ.213 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. నాడు పెట్టుబడుల కోసం 190సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని రూ.1,939కోట్ల పెట్టుబడులు సాధించామన్నారు. దీని ద్వారా 10,573మందికి ఉద్యోగాలు వచ్చాయని గుర్తు చేశారు. గత ప్రభుత్వం 117ఒప్పందాలు చేసుకుంటే కేవలం 3ప్రాజెక్టులు మాత్రమే కార్యరూపం దాల్చాయన్నారు. నాడు టూరిజాన్ని ప్రమోట్ చేయడం కోసం 105 ఈవెంట్స్ చేపడితే... గత ప్రభుత్వం కేవలం 44 ఈవెంట్స్‌ను మాత్రమే నిర్వహించిందని అన్నారు. రాష్ట్రంలో ఎకో, టెంపుల్, బీచ్ టూరిజం అభివృద్ధికి పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని, నాడు ఒప్పందం చేసుకున్న ప్రాజెక్టులను మళ్లీ పట్టాలు ఎక్కించడంతో పాటు పెట్టుబడిదారులతో మాట్లాడి కొత్త ప్రాజెక్టులు తీసుకురావాలని అధికారులకు సీఎం సూచించారు. టెంపుల్ టూరిజంకు రాష్ట్రంలో విస్తృత అవకాశాలు ఉన్నాయన్న సీఎం... ఎకో టూరిజం అభివృద్ధికి అటవీ శాఖతో కలిసి పనిచేయాలన్నారు. శ్రీశైలంలో టెంపుల్, వాటర్, అటవీ టూరిజం డెవలప్ చేయాలని సూచించారు. మన సంస్కృతీ సాంప్రదాయాలు, ఆహార అలవాట్లను చాటేలా ఆయా టూరిజం సెంటర్లను అభివృద్ధి చేయాలన్నారు. ప్రముఖ హోటళ్ల యాజమాన్యాలతో మాట్లాడి...హోటల్ నిర్మాణాలు పూర్తి చేసి వసతులు అందుబాటులోకి తేవాలన్నారు. టూరిజం సెంటర్‌కు వచ్చిన పర్యాటకులు ఒకటి రెండు రోజులు అక్కడ ఉండే వాతారణం కల్పించాలని, అప్పుడు స్థానికులకు ఉపాధితోపాటు... ప్రభుత్వానికి ఆదాయం లభిస్తుందని అన్నారు. టూరిజం అభివృద్ధికి కేంద్రం ఇచ్చే నిధులతో రూ.300కోట్లతో శ్రీశైలం, రాజమండ్రి గోదావరి ప్రాంతం, సూర్యలంక బీచ్‌ల్లో టూరిజం ప్రాజెక్టులు పూర్తి చెయ్యాలని అన్నారు. అదే విధంగా దేశంలో టాప్ 5 రాష్ట్రాల్లో ఉన్న టూరిజం పాలసీలను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా కొత్తటూరిజం పాలసీ తీసుకురావాలని అన్నారు. గండికోట, విశాఖ ఏజెన్సీ, గోదావరీ నదీ పరివాహక ప్రాంతాల్లో టూరిజం ప్రాజెక్టులకు అనుకూల అవకాశాలు ఉన్నాయన్నారు.రాష్ట్రంలో సీ ప్లేన్ టూరిజం తెచ్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. మన హస్తకళలు, చేనేత, గిరిజన ఉత్పత్తులు, చేతివృత్తుల ఉత్పత్తులను టూరిస్టు సెంటర్లలో ప్రమోట్ చేయడం ద్వారా వారికి ఆదాయ మార్గం లభిస్తుందని అన్నారు. రుషికొండపై గత ప్రభుత్వం ముఖ్యమంత్రి నివాసం కోసం రూ.500 కోట్లతో నిర్మించిన రుషికొండ ప్యాలెస్ ను ఏం చేయాలనే అంశంపైనా సమీక్షలో చర్చ జరిగింది. దీనిపై వివిధ వర్గాల అభిప్రాయాలు తెలుసుకుని నిర్ణయం తీసుకుందామని సీఎం అన్నారు. రుషికొండ ప్యాలెస్ కోసం పెట్టిన ఖర్చులో సంగం కూడా గత ప్రభుత్వం పర్యాటక రంగంపై పెట్టకపోవడం విచారకరమని ముఖ్యమంత్రి అన్నారు. టూరిజం అభివృద్ధి అనేది సామాన్య ప్రజలకు ఉపాధి కల్పనలో అత్యంత కీలకమైనదని...అలాంటి రంగాన్ని కూడా నిర్వీర్యం చేశారని సీఎం అన్నారు. రానున్న రోజుల్లో టూరిజం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై నిర్దిష్టమైన ప్రణాళికతో రావాలని అధికారులకు సీఎం సూచించారు.

# ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన సునీతా కృష్ణన్

అమరావతి(చైతన్యరథం): ప్రముఖ సామాజిక కార్యకర్త, ప్రజ్వల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ సునీతా కృష్ణన్ మంగళవారం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఇటీవలే ఆమె సోషల్ మీడియా ద్వారా చంద్రబాబు అపాయింట్ మెంట్ కోరగా, చంద్రబాబు సానుకూలంగా స్పందించి మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు అపాయింట్ మెంట్ ఖరారు చేశారు. ఈ నేపథ్యంలో అమరావతి వచ్చిన సునీతా కృష్ణన్... ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. తన సమావేశంపై ఆమె సోషల్ మీడియాలో స్పందించారు. "చంద్రబాబు సర్... మిమ్మల్ని కలవడం ఎంతో సంతోషం కలిగించింది. నా జీవితగాథ పుస్తకం 'ఐ యామ్ వాట్ ఐ యామ్' ను మీకు అందించడం నాకు లభించిన గౌరవంగా భావిస్తాను. మీ విలువైన సమయాన్ని నాకోసం కేటాయించినందుకు ధన్యవాదాలు. సైబర్ ఆధారిత మానవ అక్రమ రవాణాపై పోరాటానికి సహకరించాలన్న మా ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోవడానికి మీరు చూపిన సానుకూల స్పందన హర్షణీయం. అదే సమయంలో లైంగిక నేరగాళ్ల వివరాలు, లైంగిక నేరాల తగ్గింపునకు అనుసరించాల్సిన వ్యూహం గురించి మీకు వివరించగలిగే అవకాశం దక్కినందుకు సంతోషిస్తున్నాను. ఎప్పట్లాగే మీతో సమావేశం ఎంతో స్ఫూర్తిని కలిగించింది" అంటూ సీఎం చంద్రబాబును ఉద్దేశించి సునీతా కృష్ణన్ ట్వీట్ చేశారు.

కాగా, సునీతా కృష్ణన్ ట్వీట్ పట్ల చంద్రబాబు కూడా సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "సునీతా కృష్ణన్... మీ ఆలోచనలను పంచుకున్నందుకు కృతజ్ఞతలు. ఏ విధమైన సహాయ, సహకారాలతో ముందుకు పోవాలన్నదానిపై ఆలోచిస్తున్నాం" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.



# సువర్ణాక్షరాలతో రాష్ట్రాభివృద్ధి చరిత్ర

- అభివృద్ధి, సంపద సృష్టి లక్ష్యంగా రాష్ట్రంలో కూటమి పాలన
- పర్యాటకం, రైల్వే, మైనింగ్ రంగాల్లో రాష్ట్రానికి కేంద్ర సహకారం కోరాం
- ఢిల్లీలో సానుకూలంగా మైనింగ్ అధికారుల సమావేశం
- ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటాం
- రాష్ట్రాభివృద్ధికి ఢిల్లీ పర్యటన కీలకం కానుందన్న మంత్రి కొల్లు రవీంద్ర



ఢిల్లీ: రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించుకోవడానికి ఉండే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఢిల్లీలో కేంద్ర గనులు, బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి హాజరయ్యారు. అనంతరం కేంద్ర అధికారుల్ని కలిసి రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను అందించారు. అనంతరం మంగళవారం మీడియాతో కొల్లు మాట్లాడుతూ రాష్ట్రంలో అపారమైన సంపద ఉంది. దాదాపు 972 కిలోమీటర్ల సముద్ర తీరం ఉంది.. రాష్ట్రంలో ఉన్న వనరుల్ని సద్వినియోగం చేసుకుంటే అద్భుతాలు సృష్టించే అవకాశం ఉన్నప్పటికీ, జగన్ రెడ్డి వినియోగించుకోలేదన్నారు. పైగా దోపిడీ కోసం రాష్ట్రంలోని వనరుల్ని వాడుకున్నాడు. అందుకే కేంద్ర ప్రభుత్వం నేషనల్ మైన్స్ ఇన్వెస్టిగేషన్ ట్రస్ట్ ఏర్పాటు చేసిందన్నారు. 2019-24 మధ్య కాలంలో జగన్ రెడ్డి చేసిన అరాచకాలు, దోపిడీ కారణంగా రాష్ట్రాభివృద్ధి తిరోగమనంలో నడిచింది. ఒక్క ఇసుకలోనే దాదాపు వేల కోట్లు దిగమింగారు. బీచ్ శాండ్‌లో అద్భుతమైన మినరల్స్ ఉన్నాయి. వాటిని దేశం కోసం, రాష్ట్రం కోసం వినియోగించుకునే అవకాశం ఉంది. వ్యవస్థల్ని ప్రక్షాళన చేసేలా చర్యలకు శ్రీకారం చుడుతున్నామని మంత్రి కొల్లు అన్నారు.

### అన్నీ శుభసూచకాలే..

కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తున్నాం. జగన్ రెడ్డి సృష్టించిన విధ్వంసం నుండి ఇప్పుడిప్పుడే బయటపడుతున్నాం. పోలవరం, అమరావతి నిర్మాణానికి సహకరిస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు ముందుకు వస్తున్నాయి. ఇకపై రాష్ట్రంలో అన్నీ శుభ సూచకాలేనని, రాష్ట్రాభివృద్ధిని సువర్ణాక్షరాలతో చరిత్ర రాయబోతున్నామని మంత్రి కొల్లు చెప్పారు.

### పర్యాటకాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను కేంద్ర టూరిజం సెక్రటరీకి వివరించాం. మచిలీపట్నం నియోజకవర్గంలో మంగినపూడి బీచ్, బ్యాక్ వాటర్స్ పర్యాటకాభివృద్ధికి ఎంతో తోడ్పడతాయి. రాష్ట్ర వ్యాప్తంగా బీచ్ రిసార్ట్స్ నిర్మాణానికి మెరుగైన అవకాశాలున్నాయి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తిస్థాయి నివేదికతో త్వరలో వచ్చి కలుస్తామని మంత్రి కొల్లు చెప్పారు.

విజయవాడకు రైల్వే కనెక్టివిటీ ఉంది. మచిలీపట్నం - రేపల్లె లైన్ వేయగలిగితే మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుందని రైల్వే శాఖ అధికారుల్ని కోరామన్నారు. కోల్‌కతా-చెన్నై రోడ్డుకు సమాంతరంగా మచిలీపట్నం మీదుగా బీచ్ కారిడార్ ఏర్పాటు చేయగలిగితే రవాణా వ్యవస్థ పటిష్టమవుతుంది. అదే సమయంలో రైలు, రోడ్డు మార్గం పూర్తైతే అవనిగడ్డ, రేపల్లె, పెడన, మచిలీపట్నం నియోజకవర్గాలు అభివృద్ధి బాటలో నడుస్తాయన్నారు. బందరు పోర్టు పూర్తయితే కనెక్టివిటీ కూడా పెరుగుతుంది. మచిలీపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటు కాబోతోందని, తద్వారా ఉద్యోగావకాశాలు పెరుగుతాయన్నారు.

చైతన్యరథం

# వైకాపా నాయకులు భూములు కబ్జా చేశారు

- తగు న్యాయం చేయాలి
- సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ సదుపాయం కల్పించాలి
- అంబేద్కర్ విగ్రహావిష్కరణకు షామియానాల బిల్లు చెల్లించలేదు
- 25వ రోజు మంత్రి నారా లోకేష్ 'ప్రజాదర్బార్' కు విన్నపాల వెల్లువ
- ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని మంత్రి హామీ

అమరావతి(చైతన్యరథం): ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ 'ప్రజాదర్బార్'కు 25వ రోజు మంగళవారం వినతులు వెల్లువెత్తాయి. ఉండవల్లిలోని నివాసంలో జరిగే 'ప్రజాదర్బార్'కు మంగళగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. మంత్రిని నేరుగా కలిసి తమ సమస్యలను విన్నవించారు. వైకాపా నేతలు తమ భూములు కబ్జా చేశారని కొందరు, వైద్య చికిత్సకు సాయం చేయా లని, ఉద్యోగం ఇప్పించాలని, పెన్షన్లు, ఇల్లు మంజూరు చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని మరి కొందరు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి నారా లోకేష్. సత్వర పరిష్కారానికి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

## సిమెంట్ రోడ్డు నిర్మాణం, డ్రైనేజీ సదుపాయం కల్పించాలి

మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లి గ్రామంలోని జామాయిల్ తోట ప్రాంతంలో 300 మీటర్ల సిమెంట్ రోడ్డు నిర్మాణంతో పాటు డ్రైనేజీ సదుపాయం కల్పించాలని పి.సంపత్‌కుమార్.. నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న తనకు ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన తిరువీధుల నాగశ్రావణి కోరారు. రోడ్డు ప్రమా దంలో తమ కుమారుడు మృతిచెందాడని, ప్రమాద బీమా చెల్లింపుల్లో ఎదురవుతున్న ఇబ్బందులను తొల గించాలని దుగ్గిరాలకు చెందిన ఎస్.దుర్గామల్లేశ్వరి విజ్ఞప్తి చేశారు. బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడు తున్న తన కుమార్తెకు వైద్యసాయం అందించడంతో



పాటు పెన్షన్ మంజూరుచేసి అదుకోవాలని మంగళగిరికి చెందిన మహ్మద్ అబ్దుల్ ముజీబ్ విజ్ఞప్తి చేశారు. అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్న తనకు ఎలాంటి ఆధా రం లేదని,ఇల్లు మంజూరు చేయాలని పోలకంపాడుకు చెందిన మోక నారాయణమ్మ కోరారు. ఆయా విజ్ఞప్తు లను పరిశీలించి అండగా ఉంటామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు.



## షామియానాల బిల్లు చెల్లించలేదు

విజయవాడ పీడబ్ల్యూడీ గ్రౌండ్స్‌లో నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్య క్రమానికి షామియానాలు, తాగునీరు సరఫరా చేసిన తనకు గత వైకాపా ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదని, బిల్లుల మంజూరుకు అదేశాలు ఇవ్వాలని సిరిపల్లి నారాయణమూర్తి..మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. బాపట్ల జిల్లా పర్చూరులోని బీఏఆర్ అండ్ టీపీ గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి జీతాలు చెల్లించేందుకు అవసరమైన జీవో మంజూరుచేయాలని సిబ్బంది కోరా రు.విజయవాడ సిద్ధార్థ ప్రభుత్వ వైద్యకళాశాలలో అనా టమీ విభాగానికి చెందిన హెచ్‌వోడీ డాక్టర్ చిత్ర వేధిం పులకు గురిచేస్తున్నారని, విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కాలేజీకి చెందిన పీజీ విద్యార్థులు.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. తీవ్ర అనారోగ్యం బారినపడి చికిత్స పొందిన తనకు వైద్య ఖర్చులు రూ. 8లక్షల వరకు అయ్యాయని, సీఎంఆర్ ఎఫ్ కింద ఆదుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కొండ పల్లికి చెందిన మొగిలి శాంతి విజ్ఞప్తిచేశారు. తూర్పుగోదావరి జిల్లాలో రాజవొమ్మంగిలోని తన 10ఎకరాల పొలం, ఇంటి స్థలాన్ని గత వైసీపీ ప్రభుత్వ అండతో కబ్జా చేశా రని, విచారణ జరిపించి తగిన న్యాయం చేయాలని రాపర్తి మాణిక్యాలరావు కోరారు. భర్త చనిపోయిన తన కు వితంతు పెన్షన్ మంజూరు చేసి అదుకోవాలని గుం టూరుకు చెందిన కె.ప్రశాంతి విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లా నాగిరెడ్డిపాలెంలో వంశపారంపర్యంగా వచ్చిన తన 1.12 ఎకరాల భూమిని గత ప్రభుత్వ అండతో కబ్జా చేశారని, తగిన న్యాయం చేయాలని గుమ్మళ్ల బ్రహ్మయ్య కోరారు. విజయవాడ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో 22 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న తమకు డ్రైవర్లు, కండక్టర్లు, క్లీనర్ల పోస్టుల్లో ప్రాధాన్యత కల్పించాలని సిబ్బంది విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లా, మార్కాపురం మండలం అయినముక్కల గ్రామంలో 11మంది కలిసి కొనుగోలు చేసిన 78.71ఎకరాలను గతప్రభుత్వ అండతో వైకాపా నాయకులు కబ్జా చేశారని, విచారణ జరిపించి తగిన న్యాయం చేయాలని పల్నాడు జిల్లా ఓబులేసునిపల్లెకు చెందిన మాగులూరి నారయ్య కోరారు. బుడగ జంగా లను ఎస్సీ జాబితాలో తిరిగి చేర్చేందుకు చర్యలు చేప ట్టాలని బుడగ జంగం సంక్షేమ సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ వ్యవసాయ మార్కెట్ లో అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేసిన తమను గత వైకాపా ప్రభుత్వం తొలగించిందని, తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సిబ్బంది కోరారు. ఆయా సమ స్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.










# కబ్జాలు... అక్రమ కేసులు

## ప్రజావినతులకు రోజురోజుకు పెరుగుతున్న బాధితులు

- విడదల రజిని, కేశరాజు అనుచరుల దందాలపై ఫిర్యాదులు
- 60 సెంట్లకు దొంగ డాక్యుమెంట్లు సృష్టించి వైసీపీ నేత నిర్వాకం
- జైలుకు పంపించారని రొంపిచర్ల టీడీపీ బీసీ సెల్ నాయకుడి ఆవేదన
- క్వారీని విడిపించాలని ఇబ్రహీం పట్నంకు చెందిన వ్యక్తి వినతి
- అర్జీలు స్వీకరించిన మంత్రి టి.జి.భరత్, ప్రభాకర్‌చౌదరి



మంగళగిరి (చైతన్యరథం): [illegible]

### 30 సెంట్లు వైసీపీ నేతల పేరు మీద మార్చారు

[illegible]

### ఇంటిని కబ్జా చేయాలని చూస్తున్నారు

[illegible]

### కబ్జాదారులతో రెవెన్యూ అధికారుల కుమ్మక్కు

[illegible]

### స్థలాలను రిజిస్టర్ చేయించాలి

[illegible]

### కేసులు ఎత్తేసి అక్రమ సస్పెన్షన్‌ను తొలగించాలి

[illegible]

### అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారు

[illegible]

### తన భూమిని రౌడీషీటర్లు ఆక్రమించారు

[illegible]







# రోడ్ల నిర్మాణాల్లో నూతన టెక్నాలజీని వాడాలి

## రూరల్ డెవలప్ మెంట్, పంచాయతీ రాజ్ అధికారులతో పెమ్మసాని

హైదరాబాద్ (చైతన్యరథం): 'ఒకప్పుడు ఏపీ, తెలంగాణలో జరిగిన అభివృద్ధిని చూసి ఇతర రాష్ట్రాలు కాపీ కొట్టేవి. తిరిగి ఆ రోజులు రావాలి.' అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. [illegible]




[illegible]

## సంపాదకీయం

### నిర్లక్ష్యమే పెనుశాపం!

# పర్యావరణ విధ్వంసం ఆగితేనే..

# మనిషి మనుగడ!?

నీరుకొండ ప్రసాద్

## మాటకు మాట





# పేదలకు కడుపునిండుగా..!

- రూ.5కే నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం
- అల్పాహారం.. మధ్యాహ్న, రాత్రి భోజనాలు
- ఆచరణలోకి అన్న క్యాంటీన్ల హామీ
- 15న గుడివాడలో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అన్న క్యాంటీన్ ప్రారంభం
- క్యాంటీన్లకు ఆహారం సరఫరా చేసే భారీ కిచెన్‌ను పరిశీలించిన మంత్రి నారాయణ



అమరావతి (చైతన్యరథం): అధికారంలోకి వస్తే అన్న క్యాంటీన్‌లను తిరిగి ప్రారంభిస్తాం... ఇది ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేత హోదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ. వంద రోజుల్లో అన్న క్యాంటీన్‌లు ప్రారంభించాలని మొదట్లో లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ అనుకున్న దానికంటే ముందుగానే కేవలం రెండు నెలల్లోనే క్యాంటీన్‌లను ప్రారంభిస్తూ, తాము ఉన్నది పేదవాడి కోసమేనని కూటమి సర్కార్ మరోసారి నిరూపించుకుంటోంది... ఆగస్ట్ 15స్వాతంత్ర దినోత్సవం నాడు అన్న క్యాంటీన్‌ల పునః ప్రారంభానికి ప్రభుత్వం సిద్ధమయింది. పేదలకు ఐదు రూపాయిలకే కడుపునిండా అన్నం పెట్టాలనే ఎంతో ఉన్నతమైన లక్ష్యంతో ప్రస్తుత గతంలో టీడీపీ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు అన్న క్యాంటీన్‌లను ప్రారంభించారు.

2018,2019 ఎన్నికల ముందు వరకూ నాలుగు కోట్ల 60 లక్షల మందికి వీటి ద్వారా ఆకలి తీర్చారు. ఉదయం అల్పాహారం, మధ్యా హ్నం భోజనం, సాయంత్రం భోజనం ఏదైనా గానీ కేవలం ఐదు రూపాయిలు మాత్రమే లబ్ధిదారుల నుంచి వసూలు చేసి మిగిలిన భారమంతా ప్రభుత్వమే భరిం చింది. కానీ 2019 ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం... 2019 ఆగస్ట్ ఒకటో తేదీ నుంచి అన్న క్యాంటీన్లను రద్దు చేసి పేదల పొట్ట కొట్టింది. ప్రభుత్వం నిర్మించిన క్యాంటీన్ల భవనాలను కూడా ఇతర అవసరాలకు ఉపయోగించుకుంది. దీంతో గత ఐదేళ్లలో పేదలు నానా ఇబ్బందులు పడిన పరిస్థితి ఏర్పడింది.ఈ పరిస్థితి నుంచి పేదలకు ఉపశమనం కలిగించేలా తామున్నామంటూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని చంద్రబాబు ప్రభుత్వం నిలబెట్టుకుంటోంది.

## 15న గుడివాడలో అన్న క్యాంటీన్ ప్రారంభించనున్న సీఎం

ఈనెల 15 నుంచి ప్రారంభమవుతున్న అన్న క్యాంటీన్లు, ఆహార సరఫరా వంటి అంశాలపై పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తూ వచ్చారు. వందరోజుల్లో క్యాంటీన్లు ప్రారంభించాలని సీఎం చంద్రబాబు సూచించినప్పటికీ దానికంటే ముందుగానే వేగంగా కార్యరూపం దాల్చేలా కీలకపాత్ర పోషించారు. అన్న క్యాంటీన్లకు ఆహారం సరఫరా టెండర్లను హరేకృష్ణ మూవ్ మెంట్ సంస్థ దక్కించుకుంది. ఈ సంస్థ ఇప్పటికే అక్షయపాత్ర పేరుతో బడిపిల్లలకు మధ్యాహ్న భోజనం సరఫరా చేస్తోంది. ఈ సంస్థకు చెందిన మంగళగిరి లోని తెనాలి రోడ్డులో ఉన్న భారీ కిచెన్ ను మంత్రి నారాయణ మంగళవారం సందర్శించారు. ఒకేసారి వేలాది మందికి అతి తక్కువ సమయంలో ఆహారం వండి సరఫరా చేసేలా కిచెన్ లో ఏర్పాట్లున్నాయి. ఎంతో పరిశుభ్రమైన వాతావరణంలో అన్నం వండే విధానాన్ని, కూరగాయలు తరిగే విధానం, కూరలు వండే విధానం, ప్యాకింగ్ ఎలా చేస్తారనే అంశాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.

ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా అన్న క్యాంటీన్ల ద్వారా నాణ్యమైన,పరిశుభ్రమైన ఆహారం సరఫరా చేసామన్నారు. ఎన్నికల ముందు వరకూ 4 కోట్ల 60 లక్షల మందికి భోజనాలు పెట్టాం. కానీ దురదృష్టవశాత్తూ గత ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసివేసింది. క్యాంటీన్ల భవనాలను సైతం స్టోర్‌లుగాను, సచివాలయాలుగాను మార్చివేసింది. అధికారంలోకి వస్తే అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభిస్తామని ప్రతిపక్ష నేతగా చంద్రబాబు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రోజు చంద్రబాబు చేసిన ఐదు సంతకాల్లో అన్న క్యాంటీన్ల ప్రారంభం కూడా ఒకటి. ఈ సంతకం ఆచరణ దిశగా ముందుకెళ్తున్నాం. వందరోజుల్లో క్యాంటీన్లు ప్రారంభించాలని సీఎం చెప్పిన విధంగా గతంలో ఉన్న విధంగానే ఏర్పాట్లు చేసి ప్రారంభిస్తున్నామన్నారు. ఈ నెల 15న కృష్ణా జిల్లా గుడివాడలో మధ్యాహ్నం భోజన సమయంలో అన్న క్యాంటీన్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారన్నారు. ఆ మరుసటి రోజు మిగిలిన 99 క్యాంటీన్లను స్థానిక మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ప్రారంభిస్తారన్నారు. మిగిలిన 103 క్యాంటీన్లను సెప్టెంబర్ ఐదో తేదీన ప్రారంభిస్తామని మంత్రి నారాయణ చెప్పారు.

## విరాళాలకు ప్రత్యేక ఖాతా

అన్న క్యాంటీన్లకు ఆహారం సరఫరా చేసే టెండర్లను హరేకృష్ణ మూవ్ మెంట్ సంస్థ దక్కించుకుందని మంత్రి నారాయణ చెప్పారు...గత టీడీపీ ప్రభుత్వంలోనే పట్టణ ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లు ప్రారంభించిన తర్వాత వాటికి వచ్చిన స్పందన చూసి గ్రామీణ ప్రాంతాల్లో కూడా 152 క్యాంటీన్లు ప్రారంభించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని, టెండర్లు పిలిచినప్పటికీ... ఆ తర్వాత జరిగిన పరిణామాలు, ఎన్నికలు రావడంతో అమల్లోకి రాలేదన్నారు. ప్రతి పేదవాడికి ఐదు రూపాయిలకే చక్కటి భోజనం అందించాలని సీఎం చెప్పారన్నారు. దేశంలో ఎన్నో క్యాంటీన్లు చూశానన్న మంత్రి... హరేకృష్ణ మూవ్‌మెంట్ తరహా కిచెన్ మరెక్కడా లేదన్నారు. ఎంతో పరిశుభ్ర వాతావరణంలో ప్రతిరోజూ లక్ష మందికి ఆహారం సరఫరా చేసే భారీ కిచెన్‌ను ఏర్పాటు చేసిన సంస్థను అభినందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. కేవలం మూడు గంటల్లోనే లక్షమందికి ఆహారం సిద్ధం చేసే భారీ కిచెన్ ఇంకెక్కడా లేదన్నారు. ఈ భారీ కిచెన్ ఏర్పాటుకు 22 కోట్లు ఖర్చయిందన్నారు. మరోవైపు అన్న క్యాంటీన్ల కోసం భారీగా విరాళాలు ఇచ్చేందుకు ఎంతో మంది ముందుకొస్తున్నారు. తాజాగా ఎస్ ఎల్ వీ గ్రూప్ శ్రీనివాసరాజు కోటి రూపాయిలు విరాళం ఇచ్చారని చెప్పారు. అయితే అన్న క్యాంటీన్ల కోసం ప్రత్యేకంగా కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి అన్న క్యాంటీన్ చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసినట్లు మంత్రి నారాయణ చెప్పారు. పేదలకు కడుపునిండా భోజనం పెట్టే అన్న క్యాంటీన్ల కోసం విరాళాలు ఇవ్వాలనుకుంటే అన్న క్యాంటీన్స్, ఏసీ నెంబర్ 37818165097,చంద్రమౌళి నగర్,గుంటూరు,ఐఎఫ్ ఎస్ సీ నెంబర్ ఎస్‌బీఐఎన్0020540, అకౌంట్ కు పంపించవచ్చని సూచించారు...

## చట్ట ప్రకారమే వెళ్తున్నాం: మంత్రి

మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుడు రాజీవ్ అరెస్ట్‌పై మంత్రి నారాయణ స్పందించారు.ఏ విషయంలోనైనా చట్టబద్ధంగా ముందుకెళ్లాలని సీఎం చంద్రబాబు కేబినెట్‌లో చెప్పారన్నారు. వైసీపీ నాయకులు గతంలో చేసినట్లు ఎలాంటి అరాచకాలకు పాల్పడవద్దని సూచించారని తెలిపారు. మన ప్రభుత్వం ప్రజాపాలన చేయాలని, గత ప్రభుత్వం అసలు ప్రజల్లోకి రాకుండాపాలన చేసిందని సీఎం గతంలోనే చెప్పారన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక 36మందిని హత్య చేశారని అభాండాలు వేసారని, తీరా ఎఫ్ఐఆర్ లు ఇవ్వాలని సీఎం చంద్రబాబు అడిగితే ముందుకు రాలేదన్నారు. బీసీలకు టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని, తమ ప్రభుత్వంలో వారికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు.

# సెప్టెంబర్ మొదటి వారం నుండి రెవెన్యూ సదస్సులు

- ఉద్యోగుల బదిలీల కారణంగా వాయిదా
- నిజమైన అసైనీలకు న్యాయం చేసేందుకే భూముల రిజిస్ట్రేషన్లు నిలిపివేత
- రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్

అమరావతి(చైతన్యరథం): గతంలో నిర్ణయించినట్లుగా రెవెన్యూ సదస్సులను ఈ నెల 16 నుండి కాకుండా సెప్టెంబరు మొదటి వారంలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ నిజానికి రెవిన్యూ సదస్సులను ఈ నెల 15వ తేదీన లాంఛనంగా ప్రారంభించి, 16వ తేదీ నుండి నిర్వహించాలని గతంలో ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అయితే చిత్తుశుద్ధితో ప్రజలకు మంచి పరిపాలన అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్న నేపథ్యంలో ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పూర్తయిన తరువాత ఈ రెవిన్యూ సదస్సులను నిర్వహించాలని నిర్ణయించామన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే పాత అధికారులతోనే ఈ సదస్సులను నిర్వహిస్తే సరైన ఫలితాలు రావని, ప్రజలకు న్యాయం జరగదని ప్రభుత్వం భావించి, ఉద్యోగల బదిలీల ప్రక్రియ పూర్తి అయిన తరువాత కొత్త అధికారులతో ఈ సదస్సులను నిర్వహించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ఈ సదస్సుల్లో భాగంగా మొదటి 45 రోజుల పాటు భూ వివాదాలు, రీ-సర్వేలో జరిగిన తప్పిదాలకు సంబందించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించి, తదుపరి 45 రోజుల్లో అర్జీలపై తగు చర్యలు తీసుకుంటూ రెవిన్యూ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఈ రెవిన్యూ సదస్సులను పకడ్బందీగా, పటిష్ఠంగా నిర్వహించేందుకు ప్రతి జిల్లాకు ఒక సీనియర్ ఐ.ఏ.ఎస్. అధికారిని నోడల్ అధికారిగా నియమించడంతో పాటు ఆయా జిల్లాల్లోని మంత్రులు, అధికారులు కూడా ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో పర్యవేక్షిస్తారన్నారు.

## నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేసేందుకే



గత ప్రభుత్వ హయాంలో అసైన్డు భూముల విషయంలో ఎన్నో అవకతవకలు, మోసపూరితమైన రిజిస్ట్రేషన్లు జరిగినట్లుగా ప్రభుత్వం దృష్టికి వస్తున్నాయన్నారు. ఎనీ వేర్ రిజిస్ట్రేషన్ ఆధారంగా మోసపూరితమైన ఆధారాలతో కొన్ని రిజిస్ట్రేషన్లు జరిగినట్లు గుర్తించామన్నారు. గతంలో ఈ విధంగా జరిగిన మోసపూరిత రిజిస్ట్రేషన్లపై పూర్తి స్థాయిలో అధ్యయనం, విచారణ జరిపి నిజమైన లబ్ధిదారులకు ఎటువంటి అన్యాయం జరుగకుండా, వారికి న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ భూముల రిజిస్ట్రేషన్లను మూడు నెలలపాటు నిలుపుదల చేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిషేదిత భూముల చట్టంలోని 22(ఎ) జాబితాను కూడా పూర్తి స్థాయిలో దుర్వినియోగం చేయడం, ఎన్నో అవకవతకలకు పాల్పడ్డారన్నారు. ఒక్కొక్క కేసును అధ్యయనం చేసి బాధితులకు న్యాయం చేసే విధంగా వాటన్నింటినీ క్రమబద్దీకరించాలనే లక్ష్యంతోనే మూడు మాసాలపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గతంలో ఇనాం భూములు, ఎస్టేట్ భూములు, తిరుపతిలోని మఠం భూములు కూడా రకరకాలుగా కబ్జాలకు గురి అయ్యాయని, రికార్డులు కూడా తారుమారు అయ్యాయన్నారు. వీటన్నింటి పై పూర్తి స్థాయిలో అధ్యయం చేసి బాధితులకు న్యాయం జరిగే విధంగా తగు చర్యలు తీసుకుంటామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. అదే విధంగా అగ్రిగోల్డు భూముల వివాదం ఇప్పటికే కోర్టు పరిధిలో ఉన్న నేపథ్యంలో ఆ భూముల రిజిస్ట్రేషన్లు ఎట్టి పరిస్థితిలోనూ జరగడానికి వీల్లేదన్నారు. అయితే అక్కడున్న అధికారుల తప్పిదాల వల్ల అగ్రిగోల్డు భూముల రిజిస్ట్రేషన్లు జరిగాయని, ఈ విషయంలో న్యాయస్థానమే తగు నిర్ణయం తీసుకుంటుందని మంత్రి అనగాని తెలిపారు.

# పవిత్ర సంగమానికి పూర్వ వైభవం

- కృష్ణా, గోదావరి వద్ద నవహారతుల పునరుద్ధరణ
- దసరా ఉత్సవాల నాటికి ఏర్పాట్లు సిద్ధం చేయాలి
- ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా సంగమ ప్రాంతం
- 50 ఎకరాల భూమి సేకరించి ఆలయం నిర్మిస్తాం
- లంక భూములను పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం
- మంత్రులు ఆనం, పొంగూరు, కొలుసు పార్థసారథి



విజయవాడ(చైతన్యరథం): కృష్ణా, గోదావరి పవిత్ర సంగమం వద్ద నవ హారతులను పునరుద్ధరిస్తామని దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఫెర్రీ ఘాట్ సమీపంలోని పవిత్ర సంగమం ప్రాంతంలో నవహారతులను పునరుద్ధరించాలన్న సీఎం ఆదేశాలతో మంత్రుల బృందం మంగళవారం పవిత్ర సంగమం ప్రాంతాన్ని పరిశీలించి అనుబంధశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ నవహారతులను 30 నుంచి 45 రోజుల లక్ష్యంగా నిర్ణయించుకుని ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తామని తెలిపారు. పవిత్ర సంగమం ప్రాంతాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చి దిద్దడానికి ఈ ప్రాంతంలో 50 ఎకరాలు సేకరించి ఒక దేవాలయాన్ని నిర్మిస్తామని తెలి పారు. నదికి ఆవల వైపు ఉన్న లంక భూములను కూడా సేకరించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ప్రకాశం బ్యారేజీ నుంచి పవిత్ర సంగమం వరకు బోట్ షికార్, స్పీడ్ బోట్ వంటి ఏర్పాట్లు చేయాలని సంకల్పించామన్నారు. వైదిక కమిటీ సభ్యులతో చర్చించి ఏ ఆలయం కట్టాలనే దానిపై ఒక నిర్ణయానికి వస్తామని తెలిపారు. హారతు ల నిర్వహణకు నెలకు రూ.11లక్షల వరకు ఖర్చు అవుతుందని దాతల సహకారం కూడా తీసుకుంటామని తెలిపారు. మరోసారి కమిటీ సభ్యులతో సమావేశమై పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తామని వివరించారు.

## సీఆర్డీఏ నుంచి నిధుల కేటాయింపునకు చర్యలు

మున్సిపల్, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ పవిత్ర సంగమం ప్రాంతాన్ని ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అన్నిశాఖల సహకారం తీసుకుంటున్నామని, ప్రధానంగా సీఆర్డీఏ నుంచి నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇతర శాఖలు వారి బడ్జెట్ ప్రకారం నిధులు కేటాయించి ఈ ప్రాంతాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దటంతో పాటు భక్తులకు, పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. కృష్ణమ్మకు ఇచ్చే నవహారతులతో మన రాష్ట్రం సస్య శ్యామలంగా ఉంటుందని ఆకాంక్షించారు. ఈ ప్రాంతంలో శానిటేషన్, భక్తుల భద్రత వంటి అంశాలను ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు.

## ఐకానిక్ ప్రాంతంగా పవిత్ర సంగమం

సమాచార, పౌరసంబంధాలు, గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పవిత్ర సంగమం ప్రాంతాన్ని రాష్ట్రంలోనే ఐకానిక్ ప్రాంతంగా మార్చుదానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. నిత్య హారతులతో పాటు, ఒక ఆలయ నిర్మాణం చేస్తే ఈ ప్రాంతం ఆధ్యాత్మికంగా బాసిల్లుతుందన్నారు. అలాగే పర్యాటకుల కోసం విహార యాత్రగా మార్చే విధంగా చర్యలు తీసుకుంటామని, లంక భూములను కూడా అందుబాటులోకి తీసుకువస్తే ఈ ప్రాంతానికి మరింత శోభ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముందుగా ఆయా శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రాథమికంగా అంచనా వేసిన పను లకు రూ.88 లక్షలకు పైగా నిధులు అవసరమని అధికారులు మంత్రుల బృందానికి నివేదించారు. మంత్రుల బృందం హైవే నుంచి ఘాట్ వరకు ఉన్న రహదారికి పూర్తి స్థాయి లో మరమ్మతులు అవసరమని, అక్కడి నుండే లైటింగ్ కూడా ఉండేలా చర్యలు తీసుకో వాలని మంత్రులు సూచించారు. నిధుల సమస్య లేకుండా చూస్తామని పనుల్లో నాణ్యతకు పెద్దపీట వేయాలని ఆదేశించారు. నవ హారతుల సమయంలో భక్తుల్లో ఆధ్యాత్మిక భావం పెంపొందేలా వ్యాఖ్యానం, భక్తి గీతాలు ఏర్పాటు చేయడం, విద్యుద్దీపాలంకరణ, పోలీసుల పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు ఉండేలా చూడాలని మంత్రుల బృందం ఆదేశాలు ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్ నిధి మీనా, తిరువూరు ఆర్డీవో మాధవి, దేవాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్, దుర్గా మల్లేశ్వర దేవస్థానం ఈవో కె.ఎస్.రామారావు, ఇరిగేషన్ ఈఈ కృష్ణారావు, దేవస్థానం ఈఈలు ఎల్.రమ, కోటేశ్వరరావు, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ బి.రమ్యకీర్తన, వెస్ట్ డీసీపీ హరికృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట



కాకినాడ(చైతన్యరథం): కాకినాడ పోర్టు కేంద్రంగా జరుగుతున్న రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహం తెలిపారు. కాకినాడ పోర్టులో అక్రమాలు ఆపి తీరుతామని స్పష్టం చేశారు. తక్షణం చెక్‌పోస్టుల సంఖ్య పెంచుతామని హామీ ఇచ్చారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లో పోర్టు కార్మికులు, ట్రాన్స్‌పోర్టర్లు, ఎగుమతిదారుల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. కాకినాడ నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు కారణంగా ఎగు మతి ప్రక్రియలో జాప్యం జరుగుతోందని పోర్టు ప్రతినిధులు తెలిపారు. నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా కాకినాడ పోర్టు అడ్డాగా బియ్యాన్ని ఇతర దేశాలకు ఎగుమతిచేసి అమ్ము కుంటున్నారని,కాకినాడ పోర్టు ఉన్నది ఒక కుటుంబం కోసం కాదన్నారు. పోర్టు ద్వారా ఈ ప్రాంతానికి మంచి పెట్టుబడులు, పరిశ్రమలు రావాలని, తద్వారా కాకినాడ అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. జూన్ 28, 29 తేదీల్లో నిర్వహించిన తనిఖీల్లో 50 వేల మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్ చేస్తే అందులో 26 వేల మెట్రిక్ టన్నులు పీడీఎస్ బియ్యంగా నిర్ధారించామని..ఈ వ్యవహారంపై శాఖా పరమైన విచారణ పూర్తికావచ్చిందని తెలిపారు. బాధ్యులకు 41ఏ నోటీసులు జారీచేసి క్రిమినల్ చర్యలు తీసుకుంటామని విచారణ పూర్తయ్యాక అరెస్టులు ఉంటాయని వెల్లడించారు. చెక్‌పోస్టు ఏర్పాటు వల్ల చిన్నపాటి ఇబ్బందులు ఉన్నా వారంలో కార్యకలాపాలు సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోజుకు వెయ్యి నుంచి 1100 లారీల ద్వారా బియ్యం సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. చెక్‌పోస్టుల్లో 12 నుంచి 14 మంది సిబ్బందిని అదనంగా నియమించి మూడు షిప్టుల ద్వారా 24 గంటలు చెక్‌పోస్టు నడిచే ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమావేశం అనంతరం కాకినాడ పోర్టు బొంబాయి గేటు వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు పనితీరును పరిశీలించారు. అదనంగా మరో రెండు చెక్‌పోస్టుల ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. వచ్చే సోమవారం లోపు అదనపు చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ ఎండీ వీరపాండ్యన్, కలెక్టర్ షాన్‌మోహన్, పోర్టు అథారిటీ అధికారులు, రెవెన్యూ, పోలీసు అధికారులు ఉన్నారు.

- వారంలో కాకినాడ పోర్టులో మరో రెండు చెక్‌పోస్టులు
- రోజుకు వెయ్యికి పైగా లారీలు వెళ్లేలా ఏర్పాట్లు
- పెట్టుబడులు, పరిశ్రమలు రావాలన్నదే తమ ఆకాంక్ష
- పోర్టు ఉన్నది ఏ ఒక్క కుటుంబం కోసమో కాదు
- బియ్యం సీజ్ వ్యవహారంలో విచారణ సాగుతోంది
- బాధ్యులకు 41ఏ నోటీసులు ఇచ్చి క్రిమినల్ చర్యలు
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్
- పోర్టు కార్మికులు, ట్రాన్స్‌పోర్టర్లు, ఎగుమతిదారులతో సమీక్ష

## ఉన్నత విద్యారంగంలో సంస్కరణలకు సహకరిస్తాం

- మంత్రి లోకేష్‌ను కలిసిన సింగపూర్ వర్సిటీ ప్రొఫెసర్ బీవీఆర్ చౌదరి



అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యారంగంలో మెరుగైన విద్యా ప్రమాణాలు, ర్యాంకింగ్స్ మెరుగుదల, సంస్కరణల అమలుకు తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ ప్రొఫెసర్ బీవీఆర్ చౌదరి చెప్పారు. ఉండవల్లి నివాసంలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను ప్రొఫెసర్ చౌదరి మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని యూనివర్సిటీల పనితీరు మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయనతో లోకేష్ చర్చించారు. రీసెర్చ్, ఇన్నొవేషన్స్‌లో వెనుకబడి ఉండటమే ఏపీలో ర్యాంకింగ్స్ తగ్గుదలకు కారణమని, వీటిని మెరుగుపరిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ప్రొఫెసర్ చౌదరి పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ ఎక్స్‌పోజర్ తేవడానికి అవసరమైన పాఠ్యాంశాల మార్పులు, ఇతర విధానాలను ఏపీ వర్సిటీలతో పంచుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. దీనిద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏపీ యూనివర్సిటీలకు మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీలకు చెందిన విద్యారంగ నిపుణులు, విద్యార్థులు తమ యూనివర్సిటీని సందర్శించి సింగపూర్‌లో అవలంబిస్తున్న పద్ధతులను అధ్యయనం చేయాలని చౌదరి ఆహ్వానించారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ... రాష్ట్రంలో యూనివర్సిటీల ర్యాంకింగ్ మెరుగుదలకు యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ సహాయ,సహకారాలు తీసుకుంటామని చెప్పారు. ప్రొఫెసర్ చౌదరి నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్‌లో స్ట్రాటజిక్ ఇండియా అండ్ ఇనిషియేటివ్స్ విభాగానికి సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.

# ఇస్రో ప్రస్థానం స్ఫూర్తిదాయకం

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రశంస



- అపూర్వ ప్రయాణం వెనుక ఎందరో శాస్త్రవేత్తల శ్రమ
- గ్లోబల్ స్పేస్ ఎకానమీలోనూ భారత ముద్ర
- ఎన్డీయే ప్రభుత్వంలో అంతరిక్ష పరిశోధనలకు ప్రాధాన్యం
- అపజయంలోనూ శాస్త్రవేత్తలకు ప్రధాని మోదీ ఇచ్చిన ధైర్యం గొప్పది
- ఇస్రోకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగిన విధంగా సహకరిస్తుంది
- విద్యార్థులు, యువత కోసం ఇస్రోతో ఎంఓయూ చేసుకుంటాం
- షార్‌లో జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి

శ్రీహరికోట(చైతన్యరథం): సామాన్యుడు ఈ రోజు ఎంతో ఆనందంతో అనుభవిస్తున్న శాస్త్ర, సాంకేతిక రంగాల ప్రతిఫలాల వెనుక... జీవితంలో సుఖాలను, సంతోషాలను, బాధలను, బంధాలను సైతం త్యాగం చేసిన ఎందరో శాస్త్రవేత్తల శ్రమ దాగుంది.. అంతరిక్ష పరిశోధనలే ప్రాణంగా పనిచేస్తున్న ఎందరో మహానుభావుల పరిశ్రమ దాగుంది.. దేశం కోసం, జాతి కోసం తమ సొంత కుటుంబాలను, ఇష్టాలను వదులుకొని, అవమానాలు, అవహేళనలను పట్టించుకోకుండా ముందుకు సాగిన గొప్ప వ్యక్తుల సాహస ప్రయాణం దాగుంది.. వారే ఈ దేశానికి నిజమైన హీరోలు.. వారే నాకు నిజ జీవిత హీరోలుగా అనిపిస్తారు.. తెరపై కనిపించకుండా దేశం కోసం జీవితాన్ని ధారపోసిన శాస్త్రవేత్తలు నాకు నిజమైన స్ఫూర్తిప్రదాతలని ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ అన్నారు. జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష పరిశోధన సంస్థ(షార్) మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన పవన్ కళ్యాణ్.. చిన్నారులు, కళాశాల యువత, షార్ శాస్త్రవేత్తలు, సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఒక ఫార్ములా కనుక్కోవడానికి, ఓ ప్రయోగం నిర్వహించేందుకు శాస్త్రవేత్తలు చేసే మేథో మథనం చాలా విలువైనదన్నారు. ఆలోచనల్లో పడి ఒక్కోసారి వారు నిద్ర, ఆహారానికి కూడా దూరం అవుతారు. దేశానికి ఏదో చేయాలనే తపన, ఏకాగ్రత,శ్రమ అమూల్యమైనవి. వారికి ఈ దేశం ఏమిచ్చినా రుణం తీర్చుకోలేదు. అలాంటి హీరోల గురించి ప్రజలకు తెలియాలి. యువతలో వారు నిరంతరం స్ఫూర్తి నింపాలి. చిన్నచిన్న విషయాలకే తల్లడిల్లిపోయే నేటి తరం యువతకు శాస్త్రవేత్తలు స్ఫూర్తిప్రదాతలుగా మారి, దారి చూపాలి. శాస్త్రవేత్తల కష్టాన్ని జాతి గుర్తించాలి. వారికి తగిన గౌరవం ఇవ్వడం, వారి మాటలను జాగ్రత్తగా వినడం ద్వారా కచ్చితంగా అవి గొప్ప జీవితం వైపు తీసుకెళ్తాయని పవన్ అన్నారు.

### బలంగా కోరుకుంటే మంచి తప్పకుండా జరుగుతుంది

నేను నెల్లూరులో చదువుకున్నాను. నాకు చిన్నప్పటి నుంచి శాస్త్రసాంకేతిక రంగాలు, అంతరిక్ష ప్రయోగాలపై మక్కువ ఉండేది. స్కూల్లో టీచర్‌ను పదేపదే దీనిపై ప్రశ్నలు అడిగేవాడిని. టీచర్ నాలో ఉన్న తపనను గుర్తించి... నన్ను స్కూలు సైన్స్ టీంలో వేసి ఆర్యభట్ట ఉపగ్రహ ప్రయోగం మీద ఓ నమూనా తయారు చేసి తీసుకురమ్మన్నారు. నానా రకాల పాట్లు పడి... అప్పుడున్న వనరులతో సాధారణ పేపర్ నమూనా తయారు చేయడానికే నాకు చుక్కలు కనిపించాయి. మరి అంతరిక్షంలోకి ప్రయోగించే, అక్కడ పని చేసే ఉపగ్రహాల తయారీకి, వాటి ప్రయోగానికి శాస్త్రవేత్తలు ఎంత కష్టపడతారో అన్న ఆలోచన నాకు శాస్త్రవేత్తలపై అమితమైన గౌరవాన్ని పెంచింది. వారు చేసే ప్రయోగాలకు జీవితం ధారబోస్తారు. అందరికీ అవసరమయ్యే సాంకేతికను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు వారు నిత్యం శ్రమిస్తారు. నెల్లూరులో ఉన్నపుడు శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగిస్తారని తెలుసుకొని ఎప్పుడైనా ఇక్కడకు రావాలని అనుకునేవాడిని. అనుకోకుండా ఈ రోజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావడం యాదృచ్ఛికం అయినా, జీవితంలో మంచిని బలంగా కోరుకుంటే అవుతుందనడానికి ఇది నిదర్శనమని పవన్ అన్నారు.

### దేశానికి సేవ చేయడం మహద్భాగ్యం

శాస్త్రవేత్తలు, నిపుణులు నిజమైన దేశభక్తులు. వారి మేధస్సులోని అపార జ్ఞానం దేశానికి మాత్రమే చెందాలని భావించడం వారి దేశభక్తికి నిదర్శనం. విదేశాలకు వెళ్లే వీలున్నా,అక్కడ హోదా,ధనం వచ్చే అవకాశమున్నా వారంతా దేశానికి కట్టుబడి చేసిన సేవలు, వారి ప్రతిభే దేశాన్ని ముందుకు నడిపిస్తున్నాయి. 1969 నుంచి ఇంతింతై వటుడింతై అన్నట్లు సాగిన భారతదేశ అంతరిక్ష పరిశోధన ప్రయాణం నేడు ప్రపంచంలోనే మేటిగా మారింది. భారత్‌ను బలమైన శక్తిగా నిలపడంలో ఎందరో కనిపించని హీరోల కష్టం దాగుంది.వారి విజ్ఞానం ఉపయోగించుకొని నిరంతరం ముందుకు సాగుతున్న వారికి మాత్రమే విజిల్స్, చప్పట్లు దక్కాలని భావిస్తానని పవన్ చెప్పారు.

### దైవం మానుష రూపేణా

చిన్నప్పుడు మా అమ్మ ప్రతిరోజు సాయంత్రం అవగానే ఇంట్లో బల్బు స్విచ్ వేసి దణ్ణం పెట్టుకోవడం గమనించేవాడిని. నువ్వు ఎవరికి మొక్కుతున్నావు అని అడిగితే బల్బు కనిపెట్టిన థామస్ అల్వా ఎడిసన్ కు అని చెప్పేది. అంటే శాస్త్రవేత్తలను, వారి జ్ఞానాన్ని దేవుడిగా నమ్మే సంస్కృతి మనది. పది మందికి మంచి చేసేవారికి దణ్ణం పెట్టడమే భారతీయ ధర్మం. దైవం మానుష రూపేణా అని భావిస్తాం. అలాగే పది మందికీ మంచి చేసే వారిని దేవుడిగా భావిస్తాం. అలాగే దేశం కోసం పనిచేసే ప్రతి శాస్త్రవేత్తకు జాతి రుణ పడి ఉంటుందని పవన్ అన్నారు.

### ఎక్కడో ఒక చోట అడుగుపడితేనే...

ఎక్కడో కేరళలోని తుంబ అనే ప్రాంతంలో చిన్నస్థాయిలో మొదలైన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ప్రయాణం నాకు స్ఫూర్తిదాయకం. ఎక్కడో ఒక చోట అడుగుపడితేనే అది వేల మైళ్ల ప్రయాణానికి దారి చూపుతుంది. అతి చిన్నస్థాయిలో మొదలైన భారతీయ పరి శోధనసంస్థప్రస్థానంనేడు ఒకేసారి104 ఉప గ్రహాలను అంతరిక్షంలోకి పంపే స్థాయికి ఎదగడం ఓగొప్ప రికార్డు. ఇస్రో పనితీరు వల్ల ప్రపంచ దేశాలన్నీ మన వైపు చేసేలా చేసింది. ఈ దేశం అన్ని రంగాల్లో అగ్రగామి కావాలి. ప్రపంచానికే భారతదేశం దిక్సూచి కావాలని బలంగా ఆకాంక్షిస్తున్నానని పవన్ అన్నారు.

### శ్రీహరికోట.. పర్యావరణహిత ప్రయోగాల వేదిక

శ్రీహరికోటకు హెలికాప్టర్ లో వస్తున్న సమయంలో పైనుంచి ఈప్రయోగ ద్వీపాన్ని చూస్తుంటే ముచ్చటేసిం ది. పచ్చగా అడవిని తలపించేలా షార్ కనిపించింది. శ్రీహరికోట నిర్మాణం ఓ అద్భుతం. చుట్టూ సముద్రం, మరో పక్క సరస్సు మధ్యలో ఉన్న ద్వీపంలో అంతరిక్ష ప్రయోగశాల నిర్మాణం దేశానికే తలమానికంగా నిర్మిం చుకోవడం గొప్ప విశేషం. దీంతోపాటు పర్యావరణా నికి ఏ మాత్రం ఇబ్బంది కలగకుండా, అడవిని తలపించే వాతావరణంలో షార్ నిర్వహణ ఓ ప్రకృతి ప్రేమి కుడిగా నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. 40వేల ఎక రాల్లో ఎక్కడా కూడా పర్యావరణాన్ని విధ్వంసం చేసే చర్యలు లేవంటే మామూలు విషయం కాదు. లోపలికి వచ్చాక కూడా పచ్చటి తోరణాల్లా షార్‌లో చెట్లు స్వాగ తం పలుకున్న తీరు చూసి గొప్పగా ఉంది. జనసేన మూల సిద్ధాంతాల్లో ఒకటైన 'పర్యావరణాన్ని పరిరక్షిం చే అభివృద్ధి ప్రస్థానం' అనేది ఇక్కడ నాకు కనిపిం చింది. బయో డైవర్సిటీకి అటవీశాఖ చేస్తున్న కృషి గొప్పగా ఉందని పవన్ అభినందించారు.

### అంతరిక్ష పరిశోధనల్లో భారత్ రాజీపడదు

ఓ హాలివుడ్ సినిమాకు పెట్టిన ఖర్చు కంటే తక్కువ ఖర్చుతో భారతదేశం మార్స్ మిషన్ మంగళ్‌యాన్ పూర్తి చేసింది. ప్రపంచంలో ఇంత తక్కువ ఖర్చుతో అంతరిక్ష పరిశోధనలు చేసిన దేశాలు లేవంటే మామూలు విషయం కాదు. ఇస్రోలో పని చేస్తున్న సఫాయి దగ్గర నుంచి ఛైర్మన్ వరకు అంతా ఈ గొప్ప ప్రయాణంలో భాగస్వాములే. అంతరిక్ష పరిశోధనల్లో భారత్ ఎక్కడా రాజీ పడకుండా ప్రయాణం చేస్తోంది. ఇస్రో ప్రయోగాలకు తగిన విధంగా కేంద్రం ఎప్పటికప్పుడు బడ్జెట్‌ను పెంచుతోంది. ప్రయోగాలకు అవసరం అయిన నిధులను అందజేస్తోంది. 2013-14 ఆర్థిక సంవత్సరంలో ఇస్రోకు ఏటా రూ.5,615 కోట్లు మాత్రమే కేటాయిస్తే, అదే ఎన్డీయే ప్రభుత్వంలో 2022-23 బడ్జెట్‌లో రూ.13,700 కోట్లకు చేరింది. చంద్రయాన్-2 ప్రయోగం విఫలమైనపుడు నిరాశలో, బాధలో ఉన్న శాస్త్రవేత్తలకు దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా విచ్చేసి ధైర్యం చెప్పడం, గుండెలకు హత్తుకోవడం గొప్ప విషయం. ఆయన ఇచ్చిన ధైర్యంతోనే ఇస్రో శాస్త్రవేత్తలు ధైర్యంగా ముందడుగు వేసి చంద్రయాన్-3 విజయవంతం చేశారు. అపజయం వచ్చినపుడు శాస్త్రవేత్తలను నిందించకుండా, వారికి బాసటగా నిలిచిన మోదీ ఓదార్పు నన్ను కూడా కదలించిందని పవన్ అన్నారు.

### గగన్ యాన్‌కు ఏపీ ప్రభుత్వం సహకరిస్తుంది

ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టబోయే గగన్ యాన్ ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగిన సహాయ, సహకారాలు అందిస్తుంది. కేంద్ర ప్రభుత్వం అంతరిక్ష పరిశోధనలను పూర్తిస్థాయిలో ప్రోత్సహిస్తుంది. శాస్త్రవేత్తల కృషి, వారి జ్ఞానం వినియోగించుకొని అద్భుతాలు చేయాలని భావిస్తోంది. భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ఇప్పుడు స్పేస్ ఎకానమీ ని సృష్టించే స్థాయికి ఎదిగింది. విదేశాలకు చెందిన ఉపగ్రహాలను మనం కక్ష్యలో ప్రవేశపెట్టడం ద్వారా స్పేస్ ఎకానమీని సాధిస్తున్నాం. మొత్తం గ్లోబల్ స్పేస్ ఎకానమీలో 2 నుంచి 3 శాతం సాధించే స్థాయికి ఇస్రో చేరుకుంది. ఇస్రో సక్సెస్ రేటు కూడా ప్రపంచదేశాల అంతరిక్ష పరిశోధన సంస్థలతో పోల్చుకుంటే చాలా బాగుంది. ఇతర దేశాలు కూడా ఇస్రో సేవల కోసం అభ్యర్థిస్తున్నాయి. ఇది ఒక్క రోజులో వచ్చిన విజయం కాదు. ఎన్నో మేధస్సుల కలయిక... ఎందరో మేధావుల పరిశ్రమ. ఇస్రో కేవలం ప్రయోగాలకే పరిమితం కాకుండా విద్యార్థులకు విజ్ఞాన ప్రదర్శనలు, పోటీలు నిర్వహించడం గొప్ప విషయం. భావి తరాల భవిష్యత్తు దృష్ట్యా పిల్లలను ప్రోత్సహించడం అభినందనీయమని పవన్ అన్నారు.

### ఆ రోడ్డు ఐదు రోజుల్లో పూర్తవుతుంది

బుచ్చినాయుడు కండ్రిగ నుంచి షార్‌కు వచ్చే 17 కిలోమీటర్ల రోడ్డు బాగాలేదని షార్ అధికారులు నా దృష్టికి తెచ్చారు. వెంటనే కలెక్టరుతో మాట్లాడి రోడ్డు పనులు మొదలుపెట్టాం. మరో 5 రోజుల్లో పనులు పూర్తి అవుతాయి. ఇలాంటి పనులను వెంటనే పూర్తి చేసే బాధ్యతను మేం తీసుకుంటాం. ఇస్రో కోసం దేశం నలుమూలల నుంచి వచ్చి శాస్త్రవేత్తలు పనిచేస్తారు. భాష, భావం, భావజాలం వేరైనా అందరి గుండె భారతదేశం అని కొట్టుకుంటుంది. అదే మనందరినీ కలిపి ఉంచుతుందని పవన్ చెప్పారు.

### ఇస్రోతో ఎంఓయూ

ఆంధ్రప్రదేశ్ యువతలో అపరిమితమైన జిజ్ఞాస ఉంది. దీన్ని సరైన రీతిలో ముందుకు తీసుకెళ్లే దారి లేక యువత ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నారు. ఈ విషయంలో విజ్ఞాన విషయాలను పంచుకునేందుకు, విలువైన సూచనలు యువతకు అందించే నిమిత్తం ఇస్రోతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంఓయూ చేసుకోవాలని భావిస్తున్నాను. దీనిపై నేను క్యాబినెట్‌లో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాను. భావితరాలకు అంతరిక్ష పరిశోధనలపై ఆసక్తి ఏర్పడాలి. యువతకు అంతరిక్ష పరిశోధనలపై ఉన్న ఆకాంక్షకు తగిన ఉపాధి మార్గం లేదా పరిశోధనల మార్గం చూపేలా ఇస్రో అధికారులు తగిన గైడెన్స్ ఇచ్చేలా మాట్లాడుతాం. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉండే విద్యార్థులను అంతరిక్ష పరిశోధనలపై ఆసక్తిని పెంచేలా ముందుకు వెళ్లాలి. దీనికి ప్రత్యేకంగా ఓ ఎంఓయూ చేసుకొని సంయుక్తంగా ముందుకు వెళ్లేలా ప్రయత్నాలు చేస్తాం. శాస్త్రవేత్తలే ఈ దేశపు బలం. జాతి సంపద. వారు ఈ దేశానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను. భావి భారతం మరిన్ని ప్రయోగాలకు వేదిక కావాలని కోరుకుంటున్నానని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ ధావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం (షార్) డైరెక్టర్ ఎ.రాజరాజన్, అసోసియేట్ డైరక్టర్ సయ్యద్ సమీద్, షార్ కంట్రోలర్ ఎం.శ్రీనివాసరెడ్డి, జనరల్ మేనేజర్ శంభు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### చంద్రయాన్ - 3 రాకెట్ నమూనా బహూకరణ

జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని సత్కరించి... అనంతరం షార్ డైరెక్టర్ రాజరాజన్ చేతుల మీదుగా చంద్రయాన్ - 3 రాకెట్ ప్రయోగ నమూనాను బహూకరించారు. అనంతరం పవన్ కళ్యాణ్ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమాల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.



అవినీతిలో అడ్డగోలుగా దొరికి

# కులాల ప్రస్తావనా?

**జోగి రమేష్‌పై మంత్రి అనగాని ఫైర్**

- అమర్నాథ్ గౌడ్‌ను చంపేసినప్పుడు కులం గుర్తుకు రాలేదా?
- బీసీల కోసం జోగి కుటుంబం చేసింది శూన్యం
- రెడ్ బుక్ తెరిస్తే వైసీపీ నేతలు రాష్ట్రంలో తిరగగలరా?




అమరావతి(చైతన్యరథం): [illegible]

ఐదేళ్లు గుర్తుకురాని బీసీలు

# ఇప్పుడు గుర్తొచ్చారా?

**జోగి రమేష్‌పై మండిపడ్డ మంత్రి వాసంశెట్టి**

- బీసీలకు జోగి రమేష్ చేసిన మేలేమిటి?
- కొడుకు అరెస్టయితే బీసీ కార్డు వాడుకోవడానికి సిగ్గుండాలి
- మంత్రి పదవికోసం నాడు చంద్రబాబు ఇంటిపై దాడి చేసిన జోగి
- రెడ్‌బుక్ తెరవక ముందే అండర్ గ్రౌండ్‌లోకి వైసీపీ నేతలు



అమరావతి(చైతన్యరథం): [illegible]

**బీసీలకు అన్యాయంపై ఏనాడైనా నోరెత్తారా?**

[illegible]

**జోగి బీసీ కార్డు వాడటం మానుకోవాలి**

[illegible]

# ఏపీలో జీఎస్ఐ, ఐబీఎం ప్రాంతీయ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

**- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డికి మంత్రి కొల్లు రవీంద్ర వినతి**





ఢిల్లీ: జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జీఎస్ఐ), ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్(ఐబీఎం) ప్రాంతీయ కార్యాలయాలు ఏపీలో ఏర్పాటుచేయాలని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డిని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్‌శాఖల మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. [illegible]

**మైనింగ్ వర్సిటీ ఏర్పాటు చేయాలి**

[illegible]

**కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శితో భేటీ**

[illegible]

**మంత్రిని కలిసిన ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్**

[illegible]

# ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు

## వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ఆదేశం



- వైద్యఆరోగ్య శాఖను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తాం
- సేవలకు గుర్తింపుగా ప్రోత్సాహకాలు, ప్రశంసలు
- ఆరోగ్య బీమా ఉన్న వారికీ వైద్యసేవలకు చర్యలు
- ఇక ప్రభుత్వాసుపత్రులు, వైద్య కళాశాలలకు రేటింగ్
- అందుబాటులోకి మరో 30 మహాప్రస్థానం వాహనాలు

[illegible]

### వైద్యులు వ్యవహార శైలి మార్చుకోవాలి

[illegible]

### మరో 30 మహాప్రస్థానం వాహనాలు

[illegible]

### ఓపీ రిజిస్ట్రేషన్ అరగంటలో జరగాలి

[illegible]

### ప్రభుత్వాసుపత్రులకు రేటింగ్‌కు చర్యలు

[illegible]

# జోగి తనయుడి అరెస్ట్

- 23 వరకు రిమాండ్ విధించిన కోర్టు
- అగ్రిగోల్డ్ భూముల వ్యవహారంలో ఏసీబీ చర్యలు

[illegible]

# జగన్ దళిత ద్రోహి

- మరోసారి రుజువు చేసిన సాంఘిక సంక్షేమ శాఖ నివేదిక
- టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోరూరి అఖిల్ ధ్వజం

[illegible]

## తప్పులు చేసి
## కులాన్ని అడ్డుపెట్టుకుంటావా?



## దళిత బాంధవుడు చంద్రబాబు...
# దళిత ద్రోహి జగన్ రెడ్డి

- అంబేద్కర్ విగ్రహాలను తాకే అర్హత వైసీపీ నేతలకు లేదు
- వైసీపీకి దళితులంటే ఓటుబ్యాంక్ మాత్రమే
- 188 మంది దళిత బిడ్డలను చంపినా వైసీపీలో దళిత నేతలెవరూ మాట్లాడలేదు
- ఇప్పుడు దళితుల గురించి మాట్లాడే అర్హత వైసీపీ ఎక్కడిది?
- దళితులకు మేలు చేసింది టీడీపీ
- అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడిచిన వైసీపీ
- జగన్ మానసిక పరిస్థితి దిగజారి ఫేక్ ప్రచారం
- మాజీమంత్రి పీతల సుజాత మండిపాటు



### అంబేద్కర్ కన్నా జగన్ పేరు పెద్దగా పెడతారా?

### దళితుల గురించి మాట్లాడే హక్కు లేదు

## అందగా ఉండడమంటే..
## భూములు నొక్కేయడమా?

# క్రీడలు మానసిక, శారీరక ఆరోగ్యానికి తోడ్పతాయి

- ఘనంగా వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం స్వర్ణోత్సవ వేడుకలు
- వర్జీనియాలో క్రీడా పోటీలు నిర్వహించిన ఎన్ఆర్ఐలు







# ఆహో.. ఏమి ధర?

- సోనా మసూరి బియ్యం కేజీ రూ.47
- కందిపప్పు కేజీ రూ.150కే
- తక్కువ ధరలకే నిత్యవసర సరుకులు
- రైతు బజార్లలో సర్కారీ కౌంటర్లు

మచిలీపట్నం (చైతన్య రథం): పెరుగుతున్న నిత్యావసరాల ధరలకు కళ్లెంవేసి, పేద మధ్యతరగతికి నిత్యావసరాలను అందుబాటులోకి తెచ్చేందుకు కొత్త ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే కృష్ణ జిల్లాల్లోని 9 రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసి స్టీమ్ రైస్ (బి.పి.టి/సోనా మసూరి రకం) కేజీ రూ. 48, రా రైస్ (బి.పి.టి/సోనా మసూరి రకం) రూ. 47కు మరియు దేశవాళీ కందిపప్పు ధర కేజీ ఒక్కింటికి రూ.150కి విక్రయిస్తోంది. ఈ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్న ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. స్థానిక రైతు బజార్లో జిల్లా పౌర సరఫరాల శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లో తక్కువ ధరలకు కందిపప్పు, రైస్ కొనుగోలు చేసిన వినియోగదారులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

మచిలీపట్నం ఈడేపల్లి పోస్టల్ కాలనీకి చెందిన కాగిత రేఖ మాట్లాడుతూ.. కూరగాయలు కొనడానికి రైతు బజార్‌కి వచ్చాను. ఇక్కడ చూస్తే కందిపప్పు 150 రూపాయలకే గవర్నమెంట్ ఇస్తోంది. అంతకుముందు 210, 225 రూపాయల వరకు బహిరంగ మార్కెట్లో ఉంది. కందిపప్పు బయట కొనాలన్నా ఇబ్బందులు పడేవాళ్ళం. ఇక్కడి ధరలు చూసి డిమార్ట్, విశాల్ మార్ట్ సైతం ధరలు తగ్గించారు. రైతుబజారు పెట్టిందే చంద్రబాబు. రైతు బజార్లో కూరగాయల ధరలు మధ్యతరగతి వారు కొనేలానే ఉన్నాయని పేర్కొన్నారు.



మచిలీపట్నం పాత రామన్నపేటకు చెందిన దూదే దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. మార్కెట్లో 180 రూపాయల ధరవున్న కందిపప్పు ఇక్కడ రూ.150కే వస్తోంది. మధ్యతరగతి వాళ్లకి నిత్యవసర వస్తువుల ధరలు అందుబాటులోకి తేవడం బాగుంది. ముందు ముందు పేదలకు మరిన్ని పథకాలు తేవాలి. ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చేయాలి. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ పేదల కోసం మంచి నిర్ణయం తీసుకున్నారని అన్నారు.



అంతకుముందు డీఎస్ఓ వి పార్వతి మంగళవారం స్థానిక రైతు బజార్లో ప్రత్యేక కౌంటర్ తనిఖీ చేశారు. ప్రభుత్వం తక్కువ ధరకు అందిస్తున్న కందిపప్పు, రా రైస్ , స్టీమ్ రైస్ విక్రయాలు, సరుకుల నాణ్యత పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే విక్రయించాలని సూచించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# గుడివాడలో సీఎం చంద్రబాబు పర్యటనకు ఏర్పాట్లు

**15న అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి | ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ డి.కె.బాలాజీ ఆదేశం**






గుడివాడ(చైతన్యరథం): గుడివాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ అధికారులను ఆదేశించారు. ఈ నెల 15న గుడివాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్న క్యాంటీన్‌ను ప్రారంభించనున్న నేపథ్యంలో మంగళవారం ఆయన గుడివాడ పురపాలక సంఘం 24వ వార్డులో తుమ్మల రామబ్రహ్మం మున్సిపల్ పార్కులో అన్న క్యాంటీన్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన వెంట జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వ యకర్త పెందుర్తి వెంకటేష్, ఇతర అధికారులు ఉన్నారు. అనంతరం గుడివాడ మున్సిపల్ కార్యాలయ సమావేశపు మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశమై ముఖ్యమం త్రి పర్యటన ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఎన్టీఆర్ స్టేడియంలో హెలిప్యాడ్ నిర్వహణ బాధ్యతలు మచిలీపట్నం ఆర్డీవో, అన్న క్యాంటీన్ వద్ద ఏర్పాట్లు, క్యాంటీన్‌కు ఆహారం సరఫరా చేసే అక్షయపాత్ర సంస్థ ప్రతినిధులతో సమన్వయానికి గుడివాడ మున్సిపల్ కమిషనర్, ప్రజా వేదిక ఏర్పాట్లు, బాధ్యతలు, మీడియా పాసుల జారీని గుడివాడ ఆర్డీవోకు అప్పగించారు. అన్న క్యాంటీన్ పరిసర ప్రాంతాలు, వేదిక వద్ద పారిశుధ్య పనులు, జంగిల్ క్లియరెన్స్ బాధ్యతలు నిర్వహించాలని మచిలీపట్నం, తాడిగడప మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. వేదిక వద్ద అన్ని సౌకర్యాలతో కూడిన అంబులెన్సులు, వైద్యులు, మందులు సిద్ధంగా ఉంచాలని, వేదిక అలంకరణ, బ్యాక్ డ్రాప్ స్క్రీన్, సూచిక బోర్డుల ఏర్పాటు, విద్యుత్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా జనరేటర్ల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమానికి వచ్చే జర్నలిస్టులకు ఎటువంటి కెమెరాలు అనుమతించబడవని, వారికి ప్రత్యేకంగా లైవ్ లింక్ అందించే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టులు కూర్చునేందుకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేసి స్నాక్స్, తాగునీరు ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## ఎన్టీఆర్ హెలిప్యాడ్ ఖరారు

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాకపోకల సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, భద్ర త ఏర్పాట్లపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు చేపట్టాలన్నారు. తొలుత అక్కినేని నాగేశ్వరరావు కళాశాల ప్రాంగణంలో హెలిప్యాడ్‌ను కలెక్టర్ పరిశీలించినా ఎన్టీఆర్ స్టేడి యంలో హెలిపాడ్‌కు అనుకూలమైన ప్రదేశంగా గుర్తించి ఖరారు చేశారు. ఈ సమావేశం లో ఐఎస్‌డబ్ల్యూ డీఎస్పీ రాంబాబు, ఏఎస్పీ ప్రసాద్, గుడివాడ డీఎస్పీ శ్రీకాంత్, గుడివాడ ఆర్డీవో పి.పద్మావతి, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు, పెడన, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, బాలసుబ్రమణ్యం, వెంకటేశ్వరరావు, వెంకటరామయ్య, వెంకటేశ్వర రావు, ఆర్‌అండ్‌బీ ఈఈ శ్రీనివాసరావు, డీపీవో నాగేశ్వరనాయక్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సతీష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లకు రూ.కోటి విరాళం

అమరావతి(చైతన్యరథం): అన్న క్యాంటీన్ల నిర్వహణకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర డెవలపర్స్ సంస్థ రూ.కోటి విరాళం ప్రకటించింది. గుంటూరుకు చెందిన సంస్థ అధినేత పి.శ్రీనివాస రాజు సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి చెక్కు అందజేశా రు. రాబోయే ఐదేళ్ల పాటు అన్న క్యాంటీన్‌కు కోటీ రూపాయల చొప్పున విరాళం అందిస్తాన ని శ్రీనివాసరాజు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు అయనను అభినందించారు.



# అధికారంతో అగ్రిగోల్డ్ భూముల స్వాహా

**జోగి అక్రమాలపై మాజీ ఎంపీ కొనకళ్ల, పెడన ఎమ్మెల్యే కాగిత ధ్వజం**




## జోగీ.. నీ పాపాలు పండాయి

**నరసరావుపేట ఎమ్మెల్యే డా॥ చదలవాడ అరవిందబాబు ఎద్దేవా**



## జోగీ.. కులం పేరుతో కుళ్లు రాజకీయం మానుకో

**తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి**



## పేదల కడుపు నింపడానికే అన్న క్యాంటీన్‌లు రేపు పునఃప్రారంభం

**- టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం శ్రీరఘురామ్**







## శ్రీకాళహస్తిలో 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

## 15 నుండి అన్న క్యాంటీన్లు ప్రారంభం ఆనందదాయకం

**- ఎమ్మెల్యే బోండా ఉమ**





# 19న గన్నవరంలో టీడీపీ కార్యాలయం ప్రారంభం

◆ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వెల్లడి

గన్నవరం (చైతన్యరథం): గన్నవరంలో నియోజకవర్గస్థాయి టీడీపీ కార్యాలయాన్ని ఈనెల 19వ తేదీన ప్రారంభిస్తున్నట్లు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరంలో టీడీపీ కార్యాలయం కోసం స్థానిక గ్యాస్ కంపెనీ వద్ద ఓ ప్రైవేట్ భవనాన్ని అద్దెకు తీసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు కార్యాలయ భవనానికి రంగులు వేయటం పూర్తికాగా, కార్యాలయంలో ఫర్నిచర్ ఇతరత్రా ఏర్పాట్లు వేగవంతంగా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కార్యాలయంలో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే యార్లగడ్డ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పలు మార్పులు, చేర్పులు చెపుతూ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ, ప్రస్తుతం గన్నవరంలో ఉన్న కార్యాలయం సరిపోవటం లేదని దీంతో పెద్ద భవనాన్ని అద్దెకు తీసుకున్నట్లు తెలిపారు. ఈ భవనంలో ఏర్పాట్లు పూర్తికావచ్చాయని, ఈనెల 19వ తేదీ నుంచి కార్యాలయం అందుబాటులోకి వస్తుందని ఆయన వివరించారు.

# వైసీపీ నేత నాగిరెడ్డి కిరాతకం

◆గిరిజన మహిళ గుడిసెను తగులబెట్టించిన వైనం

నూజెండ్ల చైతన్యరథం: ఓ గిరిజన మహిళపై వైసీపీ నాయకుడు నక్కా నాగిరెడ్డి కిరాతకంగా వ్యవహరించాడు. నూజెండ్ల మండలంలోని ఉప్పలపాడు ఎస్టీ యానాది



కాలనీకి చెందిన గిరిజన మహిళ మేకల కోటమ్మ టీడీపీకి ఓటు వేసిందని కక్షకట్టిన వైసీపీ నాయకుడు నాగిరెడ్డి ఆమెను హతమార్చేందుకు పథకం వేశాడు. ఇందులో భాగంగా ఆ కాలనీలోని వైసీపీ వర్గీయులైన ఇల్లా హనుమంతరావు, రామకోటయ్య, వీరాంజి, రాజయ్యతో పాటు తన మనుషులతో గుడిసెలో నిద్రిస్తున్న మేకల కోటమ్మను చంపేందుకు గుడిసె తగుల పెట్టించి దారుణానికి ఒడిగట్టాడు. మంటలు వ్యాపించడంతో భయభ్రాంతులైన మేకల కోటమ్మ, కుటుంబ సభ్యులు తప్పించుకొని ప్రమాదం నుండి బయటపడ్డారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో తాము టీడీపీకి ఓటు వేశామని కక్ష కట్టి నాగిరెడ్డి తనను చంపేందుకు గుడిసె తగలబెట్టించడమే కాక సోమవారం తన వద్దకు నాగిరెడ్డి వచ్చి షార్ట్ సర్క్యూట్‌తో నీ గుడిసె తగలబడిందని బుకాయిస్తూ బెదిరించాడని బాధితురాలు కోటమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. తనను హత్య చేసేందుకు ప్రయత్నించి, గుడిసెను తగలబెట్టించిన వైసీపీ నాయకుడు నక్కా నాగిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరింది.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం:ఎమ్మెల్యే జీవీ

నూజెండ్ల మండలం ఉప్పలపాడు గ్రామ ఎస్టీ యానాది కాలనీకి చెందిన గిరిజన మహిళ మేకల కోటమ్మ గుడిసెను రాజకీయ కక్షతో వైసీపీ నాయకుడు తగుల పెట్టించడం అత్యంత హేయమని, అగ్నిప్రమాద బాధితురాలు కోటమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక కొత్తపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అగ్ని ప్రమాద బాధితురాలు మేకల కోటమ్మకు శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వంట సామాగ్రి, దుప్పట్లు, బియ్యం, ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన మేకల కోటమ్మకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయాన్ని అందజేయడంతో పాటు, ఇల్లు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. రాజకీయ కక్షలతో వైసీపీ నాయకులు కొందరు పేదలపై ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం దుర్మార్గమని, అటువంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో నూజెండ్ల మండల టీడీపీ నాయకులు రొడ్డా వీరాంజనేయరెడ్డి, బత్తుల గోవిందరాజులు, గోవిందు నాయక్ పాల్గొన్నారు.



# రైతుల విషయంలోనూ పార్టీలు చూస్తారా..?

◆విద్యుత్ సమస్యలతో వస్తే డబ్బులు డిమాండ్ చేస్తారా..?

◆అధికారులపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం

◆రెండో రోజు కనగానపల్లిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

◆వెల్లువలా వచ్చి సమస్యలు చెప్పిన మండల ప్రజలు

◆తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం



రాప్తాడు, చైతన్యరథం: వరుస కరవు, పంట నష్టాలు ఎదుర్కొంటున్న రైతుల విషయంలో కూడా రాజకీయాలు చూస్తారా అంటూ అధికారులపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేరుగా మండలాలకు వెళ్లి గ్రీవెన్స్ నిర్వహిస్తున్న సునీత 2వ రోజు కనగానపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యాప్తంగా ప్రజలు, ముఖ్యంగా రైతులు పెద్దఎత్తున తరలివచ్చి తమ సమస్యలు చెప్పుకున్నారు. ఇందులో ఇన్‌పుట్ సబ్సిడీ, రైతు భరోసా విషయంలో టీడీపీకి అనుకూలంగా ఉన్నారని తమ పేర్లు నమోదు చేయలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి.. తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు పథకాలు అందాలన్నారు. మరోవైపు విద్యుత్ సమస్యల విషయంలో ఏఈ ప్రతి పనికి డబ్బు డిమాండ్ చేస్తున్నారని రైతులు చెప్పారు. దీంతో సంబంధిత అధికారిపై మండిపడ్డారు. పద్ధతి మార్చుకోకపోతే. సీఎండీకి ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. 2వ రోజు కూడా భూ అక్రమాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, రోడ్డు సమస్యలు పెద్దఎత్తున వచ్చాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ వైసీపీ నాయకుల భూదాహం వల్ల ఈరోజు ఎంతో మంది సామాన్యులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వీటిన్నింటినీ పరిష్కరిస్తామన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు అందిస్తామన్నారు. త్వరలో రూ.3.60 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. అధికారులు నిజాయితీగా ప్రజలకు, రైతులకు సేవలందించాలని, ఇందుకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

◆ప్రజలకు మంచి చేసే విషయంలో పార్టీలు అడ్డు కాదు

◆సీఎం, డిప్యూటీ సీఎం, ఎంపీ సహకారంతో అభివృద్ధి చేస్తాం

◆కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



కోవూరు (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీలకతీతంగా పని చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. మంగళవారం విడవలూరు ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గత అయిదేళ్లుగా గ్రామాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఎక్కడా చిన్న రోడ్డు వేసిన దాఖలాలు లేవని తెలిపారు. ఓ వైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే దశలవారీగా అభివృద్ధి చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే సాధ్యమన్నారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి కోవూరు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్లు, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయితీరాజ్ శాఖా మంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిసి వివరించామన్నారు. వారు సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఎమ్మెల్యే స్థాయిలో తన వల్ల గ్రామానికి ఏదైనా మేలు జరుగుతుందనుకుంటే పార్టీలకతీతంగా తనను కలవొచ్చని ప్రజాప్రతినిధులకు సూచించారు. అందరి లక్ష్యం ప్రజా సమస్యల పరిష్కారమే కావాలని చెప్పారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి తుమ్మల లక్ష్మయ్య, ఇంఛార్జి ఎంపిపి సౌందర్య, టీడీపీ సీనియర్ నాయకులు చెముకుల కృష్ణ చైతన్య, చెముకుల శ్రీనివాసులు, ఓగు నాగేశ్వర రావు, సమాధి శీనయ్య, బెజవాడ వంశీరెడ్డి, చలంచర్ల కామేశ్వరమ్మ, ఊటుకూరు విజయభానురెడ్డి, అవుల వాసు రవి, జనసేన నాయకులు గుడి హరికుమార్‌రెడ్డి, బీజేపీ నాయకులు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మురుగునీరు నిల్వపై ఎమ్మెల్యే గల్లా అసహనం

◆గుంటూరు 25వ డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే మాధవి

గుంటూరు (చైతన్యరథం): మురుగునీరు రోడ్ల మీద నిలిచి ఉండటంపై ఎమ్మెల్యే గల్లా మాధవి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నగరంలోని 25వ డివిజన్ లక్ష్మినగర్ కాలనీ (లాల్‌పురం రోడ్డు)లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మంగళవారం పర్యటించారు. జోసఫ్ నగర్, పట్టంశెట్టి వెంకటేశ్వరావు కాలనీ, గాంధీనగర్, గాలక్సీ బార్ పక్క లైన్, పోలీస్ కాలనీలో ఎమ్మెల్యే మాధవి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా జోసఫ్ కాలనీలోని ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరిగి విషసర్పాలు సంచరిస్తున్నాయని ప్రజలు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. జోసఫ్ నగర్‌లో నిరుపయోగంగా ఉన్న 'ది సిటిజన్ రిసోర్స్ సెంటర్'కు మరమ్మతులు చేయించి ప్రజాప్రయోజనాల కోసం ఉపయోగించు కోవాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. జోసఫ్ కాలనీలోని ఓ స్థలంలో వర్షపు నీరు నిలిచి, చెరువును తలపిస్తున్న ప్రాంతాన్ని సందర్శించిన మాధవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జనావాసాల మధ్య ఇటువంటి మురుగునీరు నిలవటం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, ఈ సమస్య అత్యవసరంగా పరిష్కరించాలని



ఆదేశించారు. పోలీస్ కాలనీలో గత 10 సంవత్సరాల నుండి రోడ్డు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేయగా, రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గాంధీ నగర్‌లో వీధిదీపాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో ప్రజాప్రతినిధులు కనీసం కన్నెత్తి చూడలేదని, కానీ గెలిచిన కొద్ది రోజుల్లోనే ఎమ్మెల్యే మాధవి క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చారని జోసెఫ్ నగర్ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# కావలిలో వంద అడుగుల ఎత్తులో జాతీయ జెండా

◆కావలికి గుర్తింపు కోసం ఎమ్మెల్యే దగుమాటి కృషి

◆సొంత నిధులతో స్వీయ పర్యవేక్షణలో పనులు చేపట్టిన ఎమ్మెల్యే

◆ జాతీయభావం పెంపొందేలా జెండాతో పాటు మహనీయుల ఫొటో గ్యాలరీ




కావలి (చైతన్యరథం): పట్టణంలో 100 అడుగుల ఎత్తులో జాతీయ జెండా స్థూపాన్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి) నెలకొల్పుతున్నారు. ఆగస్టు 15వ తేదీన ఈ జెండాను ఆవిష్కరించనున్నారు. ఎమ్మెల్యే కావ్య పర్యవేక్షణలో, స్వీయ నిధులతో పనులు జరుగుతున్నాయి. కావలి పట్టణానికి ఒక గుర్తింపు తీసుకురావడానికి, విద్యార్థి దశ నుండే ప్రతిఒక్కరిలో జాతీయభావం పెంపొందేలా ఈ స్థూపాన్ని నిర్మిస్తున్నారు. ప్రతిఒక్కరూ ఈ ప్రదేశాన్ని సందర్శించేలా ఐ లవ్ కావలి అంటూ సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేశారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు, జాతిపిత మహాత్మా గాంధీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జిల్లాకు చెందిన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, జాతీయగీతం రచయిత రవీంద్రనాథ్ ఠాగూర్, మా తెలుగుతల్లి గేయ రచయిత శంకరంబాడి సుందరాచారి, వందేమాతరం గీతం రచయిత బకించంద్ర చటర్జీ, మిస్సైల్ మ్యాన్, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య, మొదటి తెలుగు ప్రధాని పీవీ నరసింహారావు, భారతీయ సామాజిక కార్యకర్త మహాత్మా జ్యోతిరావు పూలే, ప్రముఖ సంఘ సేవకురాలు మదర్ థెరిస్సా, ఆంధ్ర రాష్ట్రం కోసం కృషి చేసి అశువులు బాసిన పొట్టిశ్రీరాములు, భారతదేశ నాల్గవ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్, మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి ఫొటోలతో పాటు, కావలి అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడిన 1955 నుండి నేటి వరకు పనిచేసిన ఎమ్మెల్యేలు బత్తిన రామకృష్ణారెడ్డి, ఎల్లంపల్లి పెంచలయ్య, జి. సుబ్బులు నాయుడు, గొట్టిపాటి కొండపనాయుడు, కలికి యానాదిరెడ్డి, పాతళ్లపల్లి వెంగళరావు, వంటేరు వేణుగోపాల్ రెడ్డి, మాగుంట పార్వతమ్మ, బీద మస్తాన్‌రావు, రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఫొటోలను, కావలి ప్రముఖులైన ప్రముఖ విద్యావేత్త డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి, కావలి ప్రాంతానికి చెందిన ప్రముఖ సినీ నటులు రాజనాల కాళేశ్వరరావు తదితర ఫొటోలతో ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేశారు. జాతీయ జెండా ఏర్పాటు చేసే ప్రదేశంలో మంత్రి నారా లోకేష్ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అమృత్ పథకం పైలాన్ స్థాపించగా, వైసీపీ ప్రభుత్వ హయాంలో దానిని రాత్రికి రాత్రి ధ్వంసం చేయడంతో కూల్చిన చోటనే నిర్మించాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఈ జాతీయ జెండా స్థూపాన్ని నిర్మించాడానికి పూనుకున్నారు. వాటర్ ఫాల్, కలర్ ఫుల్ లైటింగ్, సిట్టింగ్ పాయింట్‌లతో కావలికి ఒక ఐకానిక్ ప్లేస్‌గా నిలవబోతుండటంతో కావలి పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఇప్పుడు కులం గుర్తొచ్చిందా?

## రౌడీయిజం చేసిన జోగి రమేష్ నీతులు చెబుతున్నారు

## టీడీపీ అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు ధ్వజం



అమరావతి (చైతన్యరథం): గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రౌడీయిజం చేసిన మాజీ మంత్రి జోగి రమేష్ ఇవాళ నీతులు చెబుతున్నారని, ఆయనకు ఇప్పుడు కులం గుర్తుకురావడం విడ్డూరంగా ఉందని టీడీపీ అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు వ్యాఖ్యానించారు. రేపల్లెలో పదో తరగతి చదివే బాలుడు అమర్నాథ్ గౌడ్‌ను అతి కిరాతకంగా పెట్రోల్ పోసి సజీవ దహనం చేస్తే మంత్రి స్థానంలో పరామర్శకు వెళ్లిన జోగి రమేష్ కులాలు కూడు పెడతాయా? అని బాధితులను ప్రశ్నించిన వ్యక్తి.. వ్యవహారం తన బిడ్డ వరకు వస్తే కులాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. అగ్రిగోల్డ్ కేసులో అక్రమంగా భూములు రిజిస్ట్రేషన్ చేయించుకుని అడ్డంగా దొరికిపోయిన జోగి రాజీవ్‌ను పోలీసులు అరెస్టు చేస్తే కులాల్ని రెచ్చగొట్టడం దుర్మార్గమన్నారు. నాడు అధికారాన్ని అడ్డం పెట్టుకొని జోగి రమేష్ కుటుంబ సభ్యులు అగ్రిగోల్డ్ భూములను అక్రమ మార్గంలో కాజేశారని, 2019కి ముందు అగ్రిగోల్డ్ బాధితుల పక్షాన నిలబడతామని, వారికి న్యాయం చేస్తామని ఊరూరా తిరిగిన వైసీపీ నేతలు అదే అగ్రిగోల్డ్ భూముల్లో రికార్డులు మార్చి భూములు కాజేశారని అన్నారు. విజయవాడ రూరల్ పరిధిలోని అంబాపురం గ్రామంలో అగ్రిగోల్డ్ కొన్న భూములు అటాచ్మెంట్‌లో ఉన్నాయని, జీవో 117, జీవో 133లో స్పష్టంగా ఆదేశాలు ఉన్నప్పటికీ, జోగి రాజీవ్, రమేష్ బాబాయ్ జోగి వెంకటేశ్వర పేర్ల మీద సర్వేనెంబర్ 88లోని 2,160 చదరపు గజాల భూమి కొనుగోలు చేశారన్నారు. కొనుగోలు చేసిన భూమి రికార్డులు తారుమారు చేసి సర్వేనెంబర్ కూడా మార్చేశారని అన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని అగ్రిగోల్డ్ భూములను దొంగ సర్వే నెంబర్లతో కాజేసి అక్రమాలకు పాల్పడ్డారని, సీఐడీ దర్యాప్తులో ఈ విషయం బయటకు రావడంతో రాజీవ్‌ను అరెస్టు చేయడం జరిగిందన్నారు. తప్పుడు పనులు చేసింది కాక అరెస్టుకు, కులాలకు ముడిపెడుతూ జోగి రమేష్ మాట్లాడటం దారుణమన్నారు. చేసిన తప్పుకు ఎవరైనా శిక్ష అనుభవించాల్సిందేనని శేషు అన్నారు.



# జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ

విశాఖపట్నం (చైతన్యరథం): దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా మంగళవారం విశాఖపట్నంలోని పారిశ్రామిక ప్రాంతంలో జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పిజివిఆర్ నాయుడు (గణబాబు) పాల్గొని జింకు గేటు వద్ద ర్యాలీకి జాతీయ జెండాను ఊపి ప్రారంభించారు. జింకు గేటు నుండి మల్కాపురం వరకు ర్యాలీగా వెళ్లి మరల హిమాచల్‌నగర్ టీడీపీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటిదాకా పంచాయతీకి వంద రూపాయలు, మేజర్ పంచాయతీకి 250 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చులు కింద ఇచ్చేదన్నారు. అయితే మన ప్రభుత్వం ఏర్పాటు కాగానే పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ పంచాయతీకి రూ.10 వేలు, మేజర్ పంచాయతీకి రూ.25 వేలు చొప్పున ఇవ్వడం శుభదాయకమన్నారు. ఈ కార్యక్రమం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలిమేర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ వెస్ట్ కన్వీనర్ దాడి పురుషోత్తం, రమేష్ ములగాడ, మండల అధ్యక్షులు కపులూరి గురుమూర్తి, బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షులు కొక్కిలిగడ్డ విజయబాబు, తేప్పల సతీష్, గుర్తుల సతీష్ జనసేన నాయకురాలు అంగా దుర్గ ప్రశాంతి, టీడీపీ నాయకులు విశ్వనాథుల దినకర్, నక్క లక్ష్మణరావు, రాము, మిత్తిరెడ్డి శంకర్రావు , పూడి భాస్కరరావు, కోరాడ శ్రీనివాసరావు, మాత శ్రీనివాసరావు, మజ్జి సోమేశ్ గారు, గేదెల రమణ, పోతాబత్తుల శ్రీనివాసరావు, జనసేన అనిల్ , అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా:ఎమ్మెల్యే నసీర్



గుంటూరు, చైతన్యరథం: ఆనందపేటకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త షేక్ సోహెబ్ కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్నాడు. దీంతో అతడు గుంటూరులోని సాయి బాలాజీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలిసి మంగళవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తకు అన్నివిధాలా అండగా ఉంటానని అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు అవసరమయ్యే సహాయం మంజూరయ్యేలా చూస్తానని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. సోహెబ్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట జమీర్, ఉస్మాన్, మధురుద్దీన్ తదితరులు ఉన్నారు.

# జగన్‌రెడ్డి నిస్సిగ్గు రాజకీయం

◆పథకాలు ఆగిపోతున్నాయంటూ దుష్ప్రచారం

◆నాడు 60 రోజుల పాలనలో జగన్ చేసింది శూన్యం.. నేడు 60 రోజుల్లో 60కి పైగా హామీలు అమలు

◆గతంలో నియంతృత్వం రాజ్యమేలగా, నేడు ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందనడానికి ఇదే నిదర్శనం

◆టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ

గుంటూరు (చైతన్యరథం): 'కింద పడినా నాదే పైచేయి అన్నాడట వెనకటికొకడు!' అధికారంలో ఉన్నప్పుడు తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమై ఏనాడు ప్రజల్ని పట్టించుకోని జగన్.. గద్దెనుంచి దిగిపోగానే అదే ప్రజలపై ఆయనకు ఎక్కడలేని ప్రేమ పుట్టుకొచ్చిందని అదంతా కపట ప్రేమ, నిస్సిగ్గు రాజకీయం తప్పా మరొకటి కాదని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం చేశారు. గుంటూరులో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మోహనకృష్ణ మాట్లాడారు. వైసీపీ అధికారంలో లేకపోవడంతో పేదలకు అన్యాయం



జరుగుతోందని, పథకాలు అందడం లేదంటూ, హామీలు అమలు కావడం లేదని పలు వేదికలపై కూటమి ప్రభుత్వంపై కడుపుమంటతో ఏడ్వడం జగన్‌కే చెల్లిందన్నారు. పెళ్లైన మూడో రోజుకే బిడ్డ పుట్టాలన్న పిచ్చి తొందరే జగన్ కొంప ముంచిందని, అయినా వారి తీరు మారకపోవడం బాధాకరమన్నారు. అధికారం కోసం వంద అబద్ధాలు చెప్పిన జగన్, అధికారం దక్కాక వెయ్యివిధాల ప్రజల్ని మోసం చేశారని అందువల్లే మొన్నటి ఎన్నికల్లో కనీసం ప్రతిపక్ష హోదా కూడా వైసీపీకి ఇవ్వలేదన్నారు. జగన్ సీఎం అయిన మొదటి రెండు నెలల్లో పింఛన్లు 250 రూపాయలు పెంచడం తప్ప మరేమీ మంచి పనులు చేయలేదన్నారు. ప్రజావేదిక కూల్చి విధ్వంసంతో జగన్ తన పరిపాలనను ప్రారంభించారని మండిపడ్డారు. నవరత్నాల పేరుతో నవమోసాలకు పాల్పడ్డారని మన్నవ ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు తీసుకుని 60 రోజులే అయినా అనేక హామీలు అమలు చేస్తున్నారని, అందులో భాగంగా తొలి ఐదు సంతకాలు పక్కాగా అమలు చేయడంతో పాటు ఈనెల 15 నుంచి మరో మూడు కీలక హామీలు అమల్లోకి రాబోతున్నాయని తెలిపారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు ఒకే దఫా రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడంతో పాటు బకాయిలు రూ.3 వేలు కూడా కలిపి రూ.7 వేలు ఒకేరోజు 64 లక్షల మందికి ఇవ్వడం దేశ చరిత్రలో ఒక రికార్డ్ అని అన్నారు. ఒకటవ తేదీనే ఉద్యోగులకు, పెన్షనర్లకు జీతాలు ఇవ్వడంతో పాటు 16,347 టీచర్ పోస్టుల భర్తీకి ముఖ్యమంత్రి సంతకం చేశారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం రైతులకు బకాయిలు పెట్టిన రూ.1,674 కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందన్నారు. వీటితో పాటు రూ.286 కోట్లతో రోడ్ల మరమ్మతులు చేపట్టడం, మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవోను రద్దు, చేనేత వృత్తిదారులకు జీయస్‌టి ఎత్తివేత, గృహ నిర్మాణానికి రూ.50 వేలు అదనంగా సాయం, ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలతో పాటు గ్రామంలో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు మంజూరు చేయడం గొప్ప విషయమన్నారు. ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించేందుకు రాష్ట్ర మంత్రులు, నాయకులు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిత్యం అందుబాటులో ఉండటమే కాకుండా వారి నుంచి అర్జీలు స్వీకరించి అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించడం విశేషమన్నారు. ప్రజాదర్బార్ పేరిట నారా లోకేష్ చేపట్టిన ప్రత్యేక కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభించడంతో వైసీపీ నాయకులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోందన్నారు. దీంతో ఏంచేయాలో తెలియక కూటమి ప్రభుత్వంపై జగన్ ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో నియంతృత్వం రాజ్యమేలగా నేడు ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందనడానికి ఈ 60 రోజుల ఎన్డీయే పరిపాలననే సాక్ష్యమని మోహనకృష్ణ వ్యాఖ్యానించారు.